# సాక్షి
## మానవ హక్కుల నిఘా

NEWSLETTER - 17 BI MONTHLY FOR PRIVATE CIRCULATION ONLY FEB - MAR : 2008



# దళిత హక్కులు

...✍ - వి. నందగోపాల్

మనకు స్వాతంత్ర్య వచ్చి 60 ఏళ్లు పైబడుతూంది. ప్రపంచంలోనే చాలా చక్కటి గొప్ప రాజ్యాంగం బాబాసాహెబ్ అంబేద్కర్ నాయకత్వంలో రచించబడి మనకు అందజేయడం జరిగింది. స్వేచ్ఛ, స్వతంత్రత, సమానత హక్కులు మనకు రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులుగా ఇవ్వడినాయి. రాజ్యాంగం స్ఫూర్తితో అనేక చట్టాలు తయారైనాయి. మహిళల రక్షణకు చట్టాలు, దళితులపై జరిగే దాడులను ఆపడానికి చట్టాలు, ఆర్థిక ప్రగతికి చట్టాలు, సాంస్కృతిక రక్షణకు చట్టాలు సాంఘిక న్యాయానికి చట్టాలు అంటరానితనాన్ని ఆపడానికి చట్టాలు ఇలా ఎన్నో చట్టాలు మనకోసం. అయితే 'చట్టం ఉన్న వాళ్ల చుట్టం' అనే వాస్తవం రవ్వంతైనామారని వైనం. ఒక వైపు తమపై దాడులు జరిగాయి రక్షించండి, న్యాయం చెయ్యండి అని ఇన్నాళ్లకు ఇన్నేళ్లకు ధైర్యం చేసి దళితులు ముందుకు వచ్చి అడుగుతుంటే మరొక సారి ఇలా న్యాయం కోసం నోరెత్తకూడదని కాబోలు దాడి చేసిన వారే పెట్టిన ఏ చెత్త కేసైనా, ఉత్తి కేసైనా సరే వెంటనే బాధితులపై కౌంటర్ కేసులు రిజిస్టరౌతాయి. తనపై దాడి చేసిన నిందితులను అరెస్టు చేస్తారని తనకు న్యాయం చేస్తారని ఆశించడం మానేసి, తనపై పెట్టిన కౌంటర్ కేసులో అరెస్టు కాకుండా కాపాడుకోవడానికి, అరెస్టయితే బయటపడ్డానికి పడే తంటాలతో ఇక చట్టంపై ఉన్న కాస్త నమ్మకం కూడా పూర్తిగా పోయే పరిస్థితి ఏర్పడింది.

చట్టం అమలు ఇలా సాగితే ముఖ్యంగా దళిత, గిరిజన వర్గాలు రక్షణకు, అభ్యున్నతి కోసం ఏర్పడిన చట్టాలు, మహిళలు, పిల్లల రక్షణ కోసం అభ్యున్నతికోసం ఏర్పడిన చట్టాలు అమలు, ఆ చట్టం ఏర్పడిన స్ఫూర్తితోనూ, ఆ చట్టం ఏర్పడడానికి ఆధారమైన రాజ్యాంగ స్ఫూర్తిని అర్థం చేసుకొని అమలు చేయనట్లైతే స్వాతంత్ర ఫలాలు ఈ వర్గాలకు చేరేదెన్నడు. వారు హక్కులను అనుభవించేదెన్నడు అభివృద్ధిని సాధించేదెన్నడు. కులవివక్షతల ఆధారంగానూ, మరియు స్త్రీ పురుష అసమానతల ఆధారంగా పుట్టిన లింగవివక్షతల ఆధారంగా అగ్రకుల సాంఘిక ఆధిపత్యము మరియు రాజకీయ ఆధిపత్యము సమాజంలో కొనసాగుతున్నది. ఈ ఆదిపత్యం ద్వారానే విపరీతమైన ఆర్థిక అసమానతలు ఏర్పడి అవి నిరంతరం కొనసాగుతూనే వున్నాయి. దళిత, గిరిజన మహిళా, పిల్లలను మరింత పరాధీనతకు గురిచేస్తూనే వున్నాయి. ఇటువంటి పరిస్థితులలో చట్టాలు చేసినంత మాత్రాన ఈ వర్గాలకు ఒరిగేదేమిలేదు వాటిని సక్రమంగా అమలు చేసినపుడు మాత్రమే వారికి ఏదైనా ప్రయోజనం చేకూరుతుంది. మరి ప్రస్తుతం కొనసాగుతున్న అగ్రకుల సాంఘిక, రాజకీయ ఆధిపత్యంలో దీనిని మనం ఎంతవరకు ఆశించగలం. ఇది అంతసులభంగాదు. అణగారిన వర్గాల చైతన్యంతోనే ఇది సాధ్యంకాగలదు.

ప్రతిఒక్కరూ రాజ్యాంగం తమకు ఇచ్చిన హక్కులు గురించి తెలిసికోవాలి తమ రక్షణ కోసం ఏర్పరచిన చట్టాలగురించి తెలిసికోవాలి. ఇతరులకు తెలియజేయాలి. తమ సంఘటిత శక్తిని పెంచుకోవాలి. సమాజంలో తమ హక్కులకు విలువను తీసుకొని రావాలి. ఈ హక్కులను ఉల్లంఘించిన వారు సిగ్గుపడేంత ప్రాముఖ్యతను ప్రచారాన్ని తీసుకొనిరావాలి. తమ హక్కుల రక్షణలో చట్టపరంగా వున్న అవకాశాలను వుపయోగించుకోవాలి. తమకు సహకరించడానికి ముందుకు వచ్చే అన్ని సంస్థలనూ, వ్యక్తులను వుపయోగించుకోవాలి. ఇలా జరగడం మొదలైతే ఒక మార్పు మొదలవుతుంది. ఆ మార్పు ఎందరికో స్ఫూర్తిని, ధైర్యాన్ని ఇస్తుంది.

నేడు దళితులకు గిరిజనులకు, మహిళలకు, పిల్లలకు హక్కుల రక్షణ ఒక యుద్ధం ఈ యుద్ధం బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నట్టుగా ఏ ఆర్థిక ప్రయోజనం కోసమోలేక ఏ సామ్రాజ్య విస్తరణకో కాదు ఇది దళితుల మహిళల, పిల్లల ఆత్మగౌరవం కోసం ఇందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారాన్ని అందించాలి. మనస్ఫూర్తిగా మార్పుకుదోహదపడాలి. అప్పడే నవభారతం, జనభారతం సాధ్యం. ●

## దళిత్ కాల్ లైన్

**నెంబర్ : 040 - 65440969**

నేటి సమాజంలో కులవ్యవస్థ వేళ్ళు పాతుకొని పోయిన సందర్భంలో దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల ప్రజలు అనేక హింసలకు గురౌతున్నారు. కుల అకృత్యాలకు సాక్షులుగా ప్రత్యేకించి దళితులు, గిరిజనులు అందులోనూ స్త్రీలు మిగులుతున్నారు. అలాంటి ఘోరమైన పరిస్థితి హైటెక్ నగరమైన హైదరాబాద్‌లోని హయత్‌నగర్ నుండి ఒంగోలు వెంగముక్కల పాలెం వరకు అనేక ఘటనలు మనముందుకు వస్తున్నాయి. రాష్ట్రమంతటా ఇలాంటి పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో సాక్షి మానవహక్కుల నిఘా తన బాధ్యతల్ని తాను నిర్వర్తించుకుంటూ ముందుకు వెళుతుంది. ఆ క్రమంలో ఉన్న సమాచార వ్యవస్థని మరింత విస్తృతం చేసుకోవాల్సిన అవసరం వుంది.

కావున గ్రామాల్లో వివిధ ఉద్యమాల్లో ప్రజోపయోగ కార్యక్రమాల్లో పాల్గొంటున్న సామాజిక కార్యకర్తలు ఆయా గ్రామాల్లో జరిగిన **"రేప్, మర్డర్, సాంఘిక బహిష్కరణ, సామూహిక దాడులు, ఆస్తుల విధ్వంసం, లాకప్‌మరణాలు** మొదలైన వాటి వివరాలను ఫోన్ నెంబర్ 040-65440969కు తెలియజేయవలసిందిగా కోరడమైనది.

ఇట్లు

సాక్షి మానవహక్కుల నిఘా

# ఆంధ్రప్రదేశ్ దళిత మహిళలు

పితృస్వామిక సమాజంలో దళిత మహిళలపై మరియు వారి కులాలపైన దాడులు, వివక్షత, మరియు దోపిడీలు ఎక్కువగా జరుగుతున్నాయి. స్త్రీ, పురుషుల అసమానతలు, కుల వివక్షతల నుండి వస్తున్న తీవ్రరూపమే ఈ ఉల్లంఘనలు. పూర్వం నుండి కూడా దళిత మహిళలపై జరుగుతున్న దాడులు, కులాధిపత్యం, లింగవివక్షతల, మరి ముఖ్యంగా అగ్రవర్ణ పురుషుల సాంఘిక ఆధిపత్యాన్ని విస్తృతపరిచే వ్యూహాలుగా కొనసాగుతున్నాయి.

దళిత మహిళలపై ఉల్లంఘనలు లేదా దాడులు రెండు స్థాయిలలో జరుగుతున్నాయి. వేళ్ళూనిన కులవ్యవస్థలో దళిత మహిళలు అతి సులభంగా అత్యాచారాలకు గురవుతున్నారు. ముఖ్యంగా లైంగిక వేధింపుల ద్వారా దళిత మహిళలు ఇంటాబయట ఆధిపత్యానికి బలవుతున్నారు, సాంఘికంగా, లైంగికంగా, ఆర్థికంగా మరియు రాజకీయంగా అణచబడుతున్నారు.

ఈ పరిస్థితులు భారతరాజ్యాంగ హక్కులలో ధృవీకరించిన కుల మరియు లింగ వివక్షతలకు వ్యతిరేకంగా అధికరణ 15(1), జీవించే హక్కు మరియు భద్రత, అదికరణ 21 మరియు దళితులను అన్ని రకాలైన దోపిడీల నుండి రక్షించడానికి ఇవ్వబడిన అధికరణ 46లను అపహాస్యం చేస్తున్నాయి.

దళిత మహిళలపై తరచుగా జరుగుతున్న హింసా రూపాలలో కుల దూషణ మరియు లింగ వివక్షత దళిత మహిళల జనాభాలో 62.4 శాతం, శారీరక దోపడి 43.8 శాతం గృహ హింస 43 శాతం మరియు మానభంగం 23.2 శాతం మంది ఎదుర్కొంటున్నారు.

షెడ్యూల్డు కులములపై పెరుగుతున్న అత్యాచారాలను గత కొన్ని సంవత్సరాలుగా మనం గమనించినట్లైయితే 1977వ సంవత్సరంలో 27,944 నుండి 2001లో 33,501 వరకు పెరిగింది. అలాగే ఆంధ్రప్రదేశ్ 11.5శాతం నేరాలు దళిత మహిళలపై నేరాలుగా నమోదయినాయి.

నవంబరు 20,21 తేదీలలో దళిత మహిళల హక్కులపై జరిగిన హేగ్ సమావేశంలో వివక్షత, ఉల్లంఘనలు మరియు నిందితులు శిక్షను తప్పించుకోరాదనే ఉద్దేశాలతో మానవ హక్కులు మరియు దళిత మహిళ గౌరవము కాపాడుటకై ఒక ప్రకటన చేసింది. (మానవ హక్కులు, దళిత మహిళల హక్కులు మరియు గౌరవముపై హేగ్ ప్రకటన నవంబరు 21, 2006).

**నేపాల్, భారతదేశం, పాకిస్తాన్ బంగ్లాదేశ్ మరియు శ్రీలంక ప్రభుత్వాలకు చేసిన సిఫారసులు**

- ఆర్థిక, సాంఘిక మరియు రాజీకయ నేరములను లింగ మరియు కులాల వారీగా సమాచారాన్ని క్రోడీకరించాలి.
- దోషులు శిక్షలను తప్పించుకోకుండా ఉండేటటు వంటి పథకాలను అమలు పరచాలి.
- జాతీయ మానవ హక్కుల సంస్థలకు వివక్ష మరియు ఉల్లంఘనలపై ప్రైవేట్ కంప్లైంట్స్ వేయడం మరియు పర్యవేక్షణ విభాగాలను ఏర్పాటు చేసుకొనేందుకు గాను తగిన అధికారాలను ఆయా ప్రభుత్వాలు ఇవ్వాలి.
- గృహహింస (నిరోధక మరియు పరిరక్షణ) చట్టాలు దళిత మహిళలకు రక్షణ ఇవ్వలేక పోవడం గుర్తించవలసిన అంశం. ఆ చట్టాల అమలు సరిగా జరగడానికి తగిన వనరులు మరియు దళిత మహిళల ప్రాతినిధ్యం ఉండేలా పర్యవేక్షణా వ్యవస్థను ఏర్పాటు చేయాలి.
- కుటుంబ సాంఘిక మరియు అభివృద్ధి అంశాలను స్వేచ్ఛగా

(☛ తరువాయి 5వ పేజీలో ..... )

**1999-2008 మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్‌లో దళిత మహిళలపై జరుగుతున్న అత్యాచారాల పట్టిక**

| క్రమ సంఖ్య | అత్యాచార రూపం | 1999 -2000 | 2000 -2001 | 2001 -2002 | 2002 -2003 | 2003 -2004 | 2004 -2005 | 2005 -2006 | 2006 -2007 | 2007 -2008 | మొత్తము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | మానభంగం | 38 | 60 | 64 | 31 | 25 | 48 | 17 | 45 | 15 | 343 |
| 2 | హత్య | 14 | 21 | 19 | 11 | 14 | 8 | 4 | 7 | - | 98 |
| 3 | దాడులు | 13 | 44 | 41 | 20 | 44 | 17 | 20 | 11 | 4 | 214 |
| 4 | జైళ్ళలో హింస | | | | | | | | | | |
| | మరియు మరణాలు | 2 | 1 | 1 | 2 | 4 | 3 | 5 | 1 | - | 19 |
| 5 | నగ్నంగా ఊరేగించడం | 1 | - | 1 | 2 | - | - | 4 | - | - | 8 |
| 6 | ఆస్తుల జప్తు మరియు ధ్వంసం | 1 | 3 | - | - | - | 1 | 1 | 2 | - | 8 |
| 7 | అంటరానితనం | 10 | 20 | 24 | 19 | 9 | 12 | 20 | 4 | 3 | 121 |
| 8 | ప్రభుత్వరంగ సంస్థలలో వివక్షత | - | 5 | 3 | 4 | 7 | 11 | 3 | 8 | 2 | 46 |
| | మొత్తం | 79 | 154 | 156 | 89 | 103 | 100 | 74 | 78 | 24 | 857 |

*సాక్షి డాక్యుమెంటేషన్ సౌజన్యంతో...*

## మార్పును కోరి ఓ మంచితీర్పు

# ప్రభుత్వసాయం దానం కాదు, ప్రజల హక్కు

...✍ **ఎబికె ప్రసాద్**, రచయిత ప్రముఖ పాత్రికేయుడు

న్యాయస్థానాల తీర్పులు రాజ్యాంగవిహితంగానే కాదు, సామాజికస్పృహతో కూడుకున్నవయితే సమాజ పరివర్తనను మంచివైపుగా త్వరితం చేయడానికి తోడ్పడగల్గుతాయని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఒక రిట్అప్పీల్ ధృవపరచింది. ఒకసారి పేదలకు ప్రభుత్వం దాఖలు పరచి ఉన్న భూమిని తిరిగి ప్రభుత్వం 'ప్రజా ప్రయోజనాలకోస'మన్న పేరటి స్వాధీనపరచుకున్నప్పుడు ఆ భూమిని అనుభవిస్తున్న వారికి 'భూస్వాధీన చట్టం (1894)' ప్రకారం పూర్తి నష్టపరిహారం చెల్లించాలా అక్కరలేదా అన్నసమస్య ఒకసారి కోర్టు డివిజన్ బెంచ్ముందు, మరోసారి ఫుల్బెంచ్ముందు పరిశీలనకువచ్చి, దానిపై వాదప్రతివాదాలు నడిచిన అనంతరం తిరిగి ఇంకోసారి (రిట్ అప్పీలుద్వారా) తాజాగా తన ముందుకువచ్చిన కేసులో తీర్పు చెబుతూ రాష్ట్ర ఉన్నతన్యాయస్థానం విస్తృతధర్మాసనం కొన్ని చరిత్రాత్మకమైన నిర్ణయాలతోపాటు. సమతాసమాజస్థాపనను మనసారా అభిలషించేవారంతా పరిశీలించదగిన విలువైన వ్యాఖ్యలూ చేసింది. రిట్ అప్పీలు పరిశీలనలో 'విస్తృత ధర్మాసనం' రాజ్యాంగంలోని పౌరుల ప్రాథమిక హక్కులకు సంబంధించిన అధికరణలతోపాటు విశిష్టమైన 'ఆదేశిక సూత్రాల'పైన (డైరెక్టివ్ ప్రిన్సిపల్స్) కూడా ఆధారపడింది. సమాజంలోని పేదవర్గాల ప్రయోజనాలను కాపాడడంలో భూస్వాధీనతాచట్టం'లోని అంశాల ప్రధాన్యతను మరోసారి స్పష్టంచేస్తూ విస్తృతధర్మాసనం కొన్ని విలువైన నిర్ణయాలు చేసింది.

**ధర్మాసన నిర్ణయాలు**

(1) పేదలకు ఇచ్చిన భూమిని తిరగి 'ప్రజాప్రయోజనం' నిమిత్తం స్వాధీనపరచుకోదలచిన ప్రభుత్వం న్యాయమైన నష్టపరిహారాన్ని విధిగా చెల్లించాలి, మనిషి హుందాగా జీవనభృతిని కొనసాగించుకునే హక్కును, జీవించేహక్కును, వృత్తిస్వేచ్ఛను రాజ్యాంగంలోని 21వ అధికరణ దాఖలుపరిచింది. (2) రాజ్యాంగంలోని 38వ అధికరణ ఆదేశిస్తున్న 'సాంఘికన్యాయా'న్ని సాధించడానికి చట్టాన్ని సజీవశక్తిగా మలచడానికి అవసరమైన చర్యలకు మద్దతు నివ్వడం ధర్మాసనం రాజ్యాంగపరంగా నిర్వహించాల్సిన బాధ్యత. (3) సామాజికన్యాయానికి దోహదపడే ఆదేశికసూత్రాల అమలుకు ప్రాధాన్యత నివ్వాలి. (4) పేదలకు భూమిని దాఖలుపరచడాన్ని 'దానం'గా పరిగణించరాదు. భూమిని దాఖలు పరచడమన్నది ప్రభుత్వం నిర్వహించాల్సిన రాజ్యాంగ ధర్మంకాని మరొకటికాదు. అది ప్రజలకు బాధ్యతగా సహాయ మందించడంగా భావించాలి. సదరు భూమిని పొందిన పేదలకు రాజ్యాంగపరంగా దానిని సాధించుకునే హక్కులు న్నాయి. రాజ్యాంగబద్ధమైన చట్టం సదరు అదుపాజ్ఞలకు పరిమితులను విధించితే తప్ప ఆ హక్కుల్ని ప్రభుత్వ అదుపాజ్ఞలకు గురిచేయరాదు,

అంతేగాదు, ఒక ప్రయివేటు వ్యక్తి మాదిరిగా ప్రభుత్వం వ్యవహరించడానికి వీలులేదనీ, రాజ్యాంగంలోని 'ఆదేశికసూత్రాల'ను ప్రాథమిక హక్కుల మాదిరిగా కోర్టులద్వారా అమలు జరిపించడానికి వీలుకానప్పటికీ ఆదేశిక సూత్రాల ప్రాధాన్యత ఏ విధంగానూ ఇసుమంతకూడా తగ్గిపోదనీ విస్తృతధర్మాసనం స్పష్టం చేసింది! పేదలకు పట్టాలిస్తూ దఖలుపరచని డాక్యుమెంటులోపేర్కొన్న 'నష్టపరిహారం ప్రసక్తిలేదన్న' క్లాజు రాజ్యాంగ విరుద్ధమనీ, సదరు భూమిని ప్రభుత్వం తిరిగి స్వాధీనపరచుకునే పక్షంలో భూమి పొందివున్న వ్యక్తి నష్టపరిహారం పొందకుండా ఏక్లాజూ అడ్డుకోజాలదనీ తీర్పు చెప్పింది. రాజ్యాంగపరంగా పౌరునికి దాఖలుపడిన (ఈ విషయంలో పేదలు) హక్కులు రద్దుకాజాలవని పేర్కొంది.

**'సంక్షేమ పాలన అంటే అర్థం'...**

అంతేగాదు, సంక్షేమరాజ్యం అంటే ప్రజాసంక్షేమపాలన అనే గాని, పేదసాదల సంక్షేమానికీ వారి పెరుగుదలకూ, వారి స్వేచ్ఛకూ వీడ్కోలు చెప్పే పాలన అని కాదని, న్యాయమూర్తులు పూచీ పడాలని కూడా ఆ తీర్పు సారాంశం. తద్వారా భారతరాజ్యాంగ నిర్మాతలలో అగ్రగణ్యుడైన డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకు, ఆదేశిక సూత్రాలకు, సమానస్థాయిలో విధిగా అమలుజరపడంలో ఎదురవుతున్న (అదేశిక సూత్రాల అమలును కోర్టుల ద్వారా పొందలేని దుస్థితి) చిక్కులను విస్తృత ధర్మాసనం గుర్తించబట్టే, కోర్టులద్వారా అమలు జరిపించుకోలేనప్పటికీ 'అదేశిక సూత్రాల'కున్న ప్రాధాన్యతను నొక్కి చెప్పవలసివచ్చిందని మరువరాదు. 'భూస్వాధీన చట్టా'న్ని, దానిలోని నిబంధనలనూ అమలు జరపించడంలో ఇంతకు ముందు ఒకే కోర్టుకు చెందిన ఒక డివిజన్బెంచ్, ఒక ఫుల్ బెంచ్ ఎందుకు విఫలం కావలసివచ్చిందో తెలియదుకాని - 1984లో ప్రభుత్వం రూపొందించిన జీవో (ఎంఎస్.నం 180) భూమిని పొందిన పేదవాని నుంచి 'ప్రజాప్రయోజనం' పేరిట ప్రభుత్వం తిరిగి స్వాధీన పరచుకున్నప్పుడు ఆనాటి మార్కెట్ రేటు ప్రకారం పరిహారం చెల్లించాలని నిర్దేశించింది. కాని ఆ తర్వాత ఈ జీవోను 1988లో మరో జీవో (ఎంఎస్నం.43) ద్వారా 'దేశం' ప్రభుత్వం తారుమారు చేసింది. భూస్వాధీన చట్టానికి విరుద్ధంగా ఈ పని చేసింది. సదరు భూమిపై మెరుగుదల కోసం ఖర్చుపెట్టానని భూమిని పొందిన పేద చెప్పిన పరిహారం ఇచ్చే సమస్య లేదని ఈ జీవో చెప్పింది. ఆ తర్వాత 1993లో వచ్చిన మరో జీవో (నెం.1307) కూడా'ఎక్స్-గ్రేషియా'కు మాత్రమే పరిమితమై, భూమిని పొందిన పేదవాడు తిరిగి దానిని ప్రభుత్వానికి స్వాధీనం చేసేటప్పుడు ('ప్రజాప్రయోజనం' అన్నపేరిట) 'వడ్డీరూపంలోగాని, మార్కెట్ధర రూపంలోగాని' పరిహారం పొందే హక్కులేకుండా చేసింది! ఇంతకన్నా ఘోరమైన విషయం, పేద వాడు భూమిని పొంది తిరిగి ఆ భూమిని స్వాధీన పరచబోయేముందు ప్రభుత్వం ఇచ్చే ఎక్స్-గ్రేషియాకు మాత్రమే పరిమితం కావాలేగాని, 'భూస్వాధీన చట్టం'లోని 18/28-ఎ సెక్షన్ల క్రింద కోర్టులముందు

సమస్యలను ప్రస్తావించడానికి వీలులేదనికూడా 1993 జీవో నిరంకుశంగా శాసించజూచింది! కాగా 1984నాటి ఎన్టీఆర్ పాలనలో జీవో 'డి-ఫారం' పట్టాలపైన భూమిని పొందే భూములులేని పేదలు తిరిగి ఆ భూముల్ని ప్రభుత్వానికి ఏ కారణంపైనా ఇచ్చే ముందు సదరు గ్రామంలోని అలాంటి భూముల విలువకు తగ్గట్టుగా మార్కెట్‌విలువను బట్టి పరిహారంపొందే హక్కును గుర్తించింది. ఇప్పుడు సరగ్గా ఈ హక్కునే తాజాగా హైకోర్టు విస్తృత ధర్మాసనం శషభిషలకు తావులేకుండా పునరుద్ధరించింది.

న్యాయమైన పరిహారాన్ని, మార్కెట్ విలువకు సరిసమాన విలువలో పొందవలసిన పరిహారాన్ని పేదవాడు పొందకుండా చేయడమంటే అతనికి జీవనభృతి హక్కును లేకుండా చేయడమేనని ధర్మాసనం స్పష్టంచేసింది. 'ఒక ప్రజోపయోగాన్ని లేదా ప్రజాప్రయోజనాన్ని సాధించటం కోసమే రాజ్యాంగ నిబంధనల్ని ఉద్దేశించా'రని ఒక సందర్భంలో సుప్రీమ్ చేసిన వాఖ్యనుకూడా ఈ తీర్పులో ఉటంకించారు! ఒకవేళ పరిస్థితులు అనుకూలించక ఇబ్బందులలో ఉన్న పేదలు అక్రమలావాదేవీల్లో చిక్కుకున్న ఫలితంగా సదరు భూమి అన్యాక్రాంతం అయినప్పుడు- ఆ భూమిని తిరిగి పేదలకు దాఖలుపడేట్టు చేయాలని తాజా తీర్పు ఆదేశించింది. అననుకూల పరిస్థితుల్లో జరిగే బేరసారాల్లో అసమానతాధోరణులు చోటుచేసుకుంటాయి. అలాంటి సందర్భాల్లో కుదిరే 'కాంట్రాక్టు' చెల్లబోదని ఒక మహారాష్ట్రకేసులో సుప్రీమ్ చెప్పిన తీర్పును కూడా తాజాతీర్పులో విస్తృతధర్మాసనం పునరుద్ఘాటించింది!

**రాజ్యాంగ ఆశయాన్ని గుర్తుచేసిన తీర్పు**

అలాగే, సమాజపు ఉమ్మడి సొత్తయిన భౌతికసంపద ఉమ్మడి సత్ప్రయోజనాలు నెరవేరేట్లుగా పంపిణీ కావాలన్నరాజ్యాంగ నిర్మాతల ఆశయాన్ని, విశ్వాసాన్ని తాజా తీర్పు గుర్తుచేసింది. ఆర్థికపరమైన సాధికారత అనేది పౌరుని మౌలికమైన మానవహక్కు అనీ, జీవించే హక్కులో, సమానత్వ హక్కులో హోదాతో, హుందాతనంగా జీవించే పేదవాడి హక్కులో భాగంగానే ఈ ఆర్థికసాధికారతకూడా ఒక ప్రాథమికహక్కేననీ నిర్ద్వంద్వంగా చాటవలసివచ్చింది! ఇంతకన్నా స్పష్టమైన సూత్రీకరణ-సాంఘికంగాను ఆర్థికంగాను సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని ఎక్కువకాలం సహించినకొద్దీ అశాంతి, కల్లోలపరిస్థితులు తలెత్తుతాయనీ, దేశం సమతా సమాజ వ్యవస్థలోకి శాంతియుతపరివర్తనను సాధించలేకపోతే సమాజపు శాంతియుత ప్రగతినీ, క్రమబద్ధంగా సాగవలసిన సమాజాభ్యున్నతినీ, అశాంతి వెల్లువ నాశనం చేయవచ్చుననీ ధర్మాసనం హెచ్చరించింది.

గత ఆరేళ్ళలో వచ్చిన రాష్ట్ర హైకోర్టు తీర్పులన్ని ఒక ఎత్తుకాగా, ఈ తాజా తీర్పు మాత్రం ప్రత్యేకత సంతరించుకుంటుంది. ప్రజాధనానికి, ప్రజల (ప్రభుత్వ) ఆస్తులకు సంబంధించినంత వరకు కోర్టు చెప్పినట్టు 'ప్రభుత్వం లేదా రాజ్యం (స్టేట్) అన్నది ప్రయివేట్ వ్యక్తి'గా వ్యవహరించజాలదు. కాని ఆంధ్రప్రదేశ్‌లో ప్రజల ఆస్తులను ప్రపంచబ్యాంక్ ప్రజావ్యతిరేక 'సంస్కరణల' ఊబిలోకి దిగిన 'దేశం' ప్రభుత్వం తెగనమ్ముకుంటూ వస్తోంది. బడాపారిశ్రామికవత్తేలకూ కారుచౌకగా ప్రజ ఆస్తులయిన ప్రభుత్వ భూముల్ని విక్రయిస్తుండగా ఇంకా పేదవాడికి నిలువనీడెక్కడ? తలదాచుకొను చోటెక్కడ? దున్నుకొనుభూమి ఎక్కడ? ఈ పరస్థితుల్లో ధర్మాసనచైతన్యంకోసం ప్రజలు ఎదురుచూడ్డం సహజం. ఈ విశ్వాసాన్ని న్యాయస్థానాలు వమ్ము చేయకూడదు.

*8-4-2004 వార్త సౌజన్యంతో*

---

(3వ పేజీ తరువాయి ..... )

చర్చించుకొనుటకు, మరియు కమ్యూనిటీలో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొనుటకు స్థానికంగా సంస్థలను ఏర్పాటు చేసుకొనుటకు దళిత మహిళలకు సహకరించాలి.

- చట్ట సభలలోను, శాసన సభలలోను మరియు స్థానిక సంస్థలలో దళిత మహిళలకు మరియు ఇతర బలహీన వర్గాలైన జోగిని/బడీలకు (భారతదేశం/నేపాల్) తగిన ప్రాతినిథ్యం ఇచ్చి, తగినంత బడ్జెట్ కేటాయించేలాగ ఆదేశాలు జారీ చేయాలి.
- దళితుల కోసం గుర్తించిన భూములను దళిత మహిళల పేరున లేదా భార్యాభర్తల పేరున రిజిష్టర్ చేయాలి. చట్టసవరణను అమలుపరచి, భూములను గుర్తించి, జనాభా ప్రాతిపదికన ప్రతిదేశంలోనూ దళితులకు భూములను పంచాలి.
- దళితులు అనుభవిస్తున్న భూములపై వారికి చట్టపరమైన అధికారాలు, దళిత మహిళకు లేదా భార్యాభర్తలపేరున రిజిస్ట్రేషన్ చేయించాలి. ప్రతి దళిత కుటుంబానికి ఐదు ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ చేయించాలి. దళితులకు భూమిని కొని వారికి పంచడానికి అవసరమైన బడ్జెట్‌ను కేటాయించాలి. దళిత మహిళలకు ఎటువంటి వివక్షత లేకుండా సమాన వేతనాలు, జీవన భృతి కల్పించాలి.
- ఉమ్మడి ఆస్థిలో భాగం మరియు నీటి వనరులు అనుభవించే హక్కు కల్పించాలి. ఉమ్మడి ఆస్థిలో ప్రాధాన్యత ఉండేలా నిర్ధారించి, బడ్జెట్ సహకారం అందించాలి.
- ఆర్థిక ప్రపంచీకరణలో భాగంగా అభివృద్ధి పేరుతో ప్రాజెక్టుల కొరకు, పథకాల కొరకు దళితుల భూములను జప్తు చేయడం ద్వారా వారు వలసలు పోయే విధానాన్ని నిరోధించడానికి సరియైన చట్టాలు చేయాలి.
- పాకీ పని, జోగిని వ్యవస్థలను నిరోధించి, వారికి పునరావాస పద్ధతులను మరియు కార్యక్రమాలను, ఏర్పాటుచేసి జీవన భృతి మరియు జీవనాధారం కల్పించాలి.
- వెట్టిచాకిరి, నిర్బంధ పనిని నిరోధించే చట్టాలు అమలయ్యేలా చర్యలుతీసుకోవాలి.
- దళిత బాలికల ప్రాథమిక, ఉన్నత విద్యకొరకు తగినంత బడ్జెట్ కేటాయించాలి. సిబ్బంది జీతభత్యాలు, మౌలిక సదుపాయాలు, వృత్తి విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలి.
- దళిత మహిళలలో పెరుగుతున్న భ్రూణహత్యలు, శిశుమరణాలు మరియు మహిళల ప్రసూతి సమయంలో సంభవించే మరణాలను తగ్గించుటకు సమయానుకూలమైన చర్యలు తీసుకోవాలి.
- కుల నిర్మూలన మరియు జాతి, లింగ వివక్షతల నిరోధంపై జాతీయ స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలి.

# మహిళల అరెస్టు - సుప్రీంకోర్టు తీర్పు

మహిళలు ఈ దేశంలో వివక్షతకు లోనుకావడం లేదా? "స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర వర్సెస్ క్రిష్టియన్ కమ్యూనిటీ వెల్ఫేర్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా' కేసులో సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ వెలువరించిన తీర్పును పరిశీలిస్తే ఎవరికైనా అటువంటి ప్రశ్న సంధిస్తే ఆశ్యర్యపడనవసరం లేదు. ఆ తీర్పు ప్రకారం, ప్రోలీసులు రాత్రి, పగలు అన్న తేడా లేకుండా మహిళా నిందుతులను అరెస్టు చేయవచ్చు. నిందుతులకీ, నేరస్తులకీ చాలా తేడా ఉంది. నిందుతుని నేరం రుజువయ్యేంతరవకు అతను కాని, ఆమె కాని నేరస్తులుకారు. అంతేగాక, వందమంది నేరస్తులు శిక్షపడకుండా తప్పించుకున్నా ఫరవాలేదు గాని, ఒక్క అమాయకుడు కూడా శిక్షింపబడకూడదని నేరశాస్త్రం ఎలుగెత్తి ఘోషిస్తోంది. స్త్రీలను అరెస్ట్ చేసే సందర్భంలో మహిళా కానిస్టేబుల్ ఉండితీరాలని, అందునా స్త్రీలను సూర్యాస్తమయం తరువాత, సూర్యోదయం లోపల అరెస్ట్ చేయకూడదని ముంబయి హైకోర్టు తీర్పు చెబితే, ఆ తీర్పుని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన అప్పీలుపై న్యాయమూర్తులు వెలవరించిన తీర్పు అది. మహిళలను అరెస్టు చేసేటప్పుడు పాటించాల్సిన రీతి రివాజులు, ఆనవాయితీలకు ఆ రకంగా తిలోదకాలివ్వడం జరిగింది. ఆ తీర్పును విమర్శిస్తూ అక్కడక్కడా కొన్ని గొంతులు వినబడ్డాయి. రాజకీయ పార్టీ లేవీ ఆ తీర్పుకి అంత ప్రాధాన్యతనిస్తున్నట్లుగా కనిపించడం లేదు. మహిళల పట్ల వారికున్న 'నిజాయితీ' ఏ పాటిదో మనకు తెలియంది కాదు. అయితే న్యాయస్థానాలు ఇటీవల వెలువరిస్తున్న తీర్పులను గమనిస్తే ఒక ధోరణి కొట్టవచ్చినట్లుగా కనిపిస్తుంది. తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల విషయంలోను, రాజకీయ ఊరేగింపులు ట్రాఫిక్‌కు అవాంతరాలుగా మారాయని వాటిని నిషేధిస్తూ కోల్‌కత్తా హైకోర్టు వెలువరించిన ఉత్తర్వులలోను ఈ ధోరణి ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. ఈ ధోరణి ఇలాగే కొనసాగితే బహుశా కొద్దికాలంలోనే ఎలాంటి అన్యాయాలను, అక్రమాలను న్యాయస్థానాల దృష్టికి తీసుకురావడానికి ప్రజలు జంకే పరిస్థితులు రానున్నాయి. 'పాలకులు చేసిందే చట్టం, కోర్టులు చెప్పిందే న్యాయం'గా మారే అవకాశం ఉంది. బలహీనులుకు, పీడితులకు, అణగారిన ప్రజలకు అండగా నిలబడి సమానత్వ సూత్రాలను అనుసరించి వారిని సాంఘికంగా, ఆర్థికంగా ముందుకు తీసుకురావల్సిన బాధ్యత, విధి నుంచి ప్రభుత్వం, న్యాయస్థానాలు తప్పు కుంటున్నాయేమోనన్న అనుమానం కలుగుతోంది.

ఈ దేశంలో స్త్రీలు, పిల్లలు, అంగవికలురు, మైనారిటీలు, ఆదివాసులు, తదితర పీడిత, అణగారిన వర్గాలను పైకి తీసుకురావాల్సిన బాధ్యత రాజ్యాంగపరంగా ప్రభుత్వాలకుంది. వారికి కొన్ని ప్రత్యేకమైన సౌకర్యాలను కల్పించడం, రిజర్వేషన్లు ఇవ్వడం లాంటివన్నీ అందులో భాగమే. ఎంతమేరకు అలాంటి సౌకర్యాలు, రిజర్వేషన్లు ఆ ఉద్దేశాన్ని నెరవేర్చాయో అందరికీ తెలిసిన విషయమే. స్వాతంత్ర్యం వచ్చి అర్థ శతాబ్దం దాటినా ఈ దేశంలో మహిళల స్థితిగతులు ఎలా ఉన్నాయో మచ్చుకు కొన్ని సంఘటనలు పరిశీలిద్దాం!

పియుడిఆర్ తన నివేదికలో, 1989-1993 మధ్యకాలంలో కస్టడీలో వున్న మహిళలపైన 24 మానభంగాలు జరిగినట్లుగా పేర్కొంది.

...✍ - యం.మధు, అడ్వకేట్

ఒక్కకేసులో కూడా ఎవరికీ శిక్షపడలేదు. పైపెచ్చు ఉద్యోగాల నుండి తీసివేసిన వారిని తిరిగి ఉద్యోగాలలో చేర్చుకోవడం జరిగింది.

మానవ హక్కులపై ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం కేవలం 2000వ సంవత్సరంలోనే కాశ్మీర్‌లో పారా మిలట్రీవారు మహిళలపై 20లకు పైగా అత్యాచరాలు జరిపినట్లుగా తెలుస్తోంది.

1996కి చెందిన అర్చన గుహకేసులో ఆమె సోదరుడు నక్సలైటు కార్యకలాపాలలో నిమగ్నమయ్యాడన్న నెపం మీద ఆమెను 1974లో అర్థరాత్రి పోలీసులు అరెస్ట్ చేశారు. ఆమెను రకరకాలుగా హింసించి అవిటిదాన్ని చేశారు. ఆమె1977లో తనకు జరిగిన అన్యాయంపై కోర్టుకుపోతే 19 సంవత్సరాల అనంతరం తీర్పు వెలువడి 'నేరస్తులకు కేవలం ఒక్క సంవత్సరం సాధారణజైలు శిక్ష రూ.2000/-ల జరిమానా విధించడం జరిగింది. కేసు ఇంకా విచారణలో వున్నట్లుగానే నిందుతుడైన డిసిపిని నక్సల్ వ్యతిరేక ప్రత్యేక విభాగానికి అధికారిగా నియమించడం జరిగింది.

ఇటీవలే కరమ్‌జిత్ కౌర్ అనే 20 సంవత్సరాల యువతిని ఇంకో నలుగురితో పాటు అరెస్ట్ చేసి, ఆమెపై హేయమైన హింసాపద్ధతులను పోలీసులు ప్రయోగించడం జరిగింది. ఆమె కాళ్లను ఎడంగా చేసి ఇనపరాడ్లతు సున్నితమైన భాగాలపై కొట్టారు. సారామత్తులో పోలీసులు అర్థరాత్రి వచ్చి ఆమెను ఇంటరాగేట్ చేశారు.

19 సంవత్సరాల వయస్సున్న ముగ్గులు విద్యావంతులైన యువకులు తమ స్నేహితుడ్ని చూద్దామని ముంబయి నుంచి పూనాలో ఉంటున్న అతనింటికి వెళ్లారు. అక్కడ తమ స్నేహితుడ్నీ, అతని తండ్రినీ నిర్దాక్షిణ్యంగా చంపారు. ఆ తరువాత స్నేహితుని తల్లిని మానభంగం చేసి అత్యంత పాశవిక చర్యకు ఒడిగట్టారు. చివరికి ఆమెనుకూడా హత్యచేసి ఇంట్లోవున్న నగదును, అభరణాలను తీసుకుని పరారయ్యారు. చివరికి వారు పట్టుబడి కేసు విచారణ జరిగితే జిల్లా సెషన్స్ కోర్టు ఆ ముగ్గురు నేరస్తులకు మరణశిక్ష విధించింది. హైకోర్టు కూడా ఆ శిక్షను ఖాయం చేసింది. అయితే సుప్రీంకోర్టు మాత్రం యువకులు విద్యావంతులు కాబట్టి వారు పరివర్తన చెందవచ్చునని చెబుతూ వారిపై పడ్డ మరణశిక్షను, యావజ్జీవ కారాగారశిక్షగా కుదిస్తూ తీర్పు చెప్పింది.

ఇక దేశ రాజధాని ఢిల్లీలో ఇటీవల ఒక విదేశీ రాయబార కార్యాలయానికి చెందిన ఓ మహిళను మానభంగం చేసిన సంఘటన దేశంలోను, అంతర్జాతీయంగానూ సంచలనం రేపింది. ఇంకొక సంఘటననలో రాష్ట్రపతి రక్షణ దళానికి చెందిన సైనికులు ఓ మహిళా విద్యార్థిని మానభంగం చేశారు. ఇక మన రాష్ట్రం విషయానికి వస్తే రమీజాబీ సంఘటన ఇప్పటికీ మన మనసులలో నుంచి చెరిగిపోలేదు. ఇటీవల చంద్రబాబుపై జరిగిన హత్యాప్రయత్నం తరువాత గుంటూరులో పోలీసులు సాక్ష్యాధారాల కోసం జరుపుతున్న అన్వేషణలో ముగ్గురు మహిళలను మానభంగం చేసినట్టు ఆరోపణలు వచ్చాయి.

( ➠ తరువాయి 8వ పేజీలో ..... )

# దళిత హక్కులపై ప్రచార రథయాత్ర

**" మా యుద్ధం**
**సంపద, అధికారాల కోసం కాదు**
**ఈ యుద్ధం మానవ**
**వ్యక్తిత్వ పునరుద్ధరణ కోసం"**

**- డా॥బి.ఆర్. అంబేద్కర్**

ఒక ప్రక్క అగ్రకులాలవారు, మరో ప్రక్కఅగ్రకులాల ఆధిపత్యంలో వున్న అధికార గణం, రెండింటి నడుమ దళితులు నలిగిపోతున్నారు. ఒకరు దళితులపై దాడులకు పాల్పడితే మరొకరు బాధితులకు సాయం చేసే బదులు, నిందితులను రక్షిస్తున్నారని, ఈనేపథ్యంలో దళితుల బాధలు మరింత పెరుగుతాయనడంలో సందేహం లేదని అంబేద్కర్ స్వరాజ్యం రాక మునుపే తెలిపారు. వారి ఆవేదన అక్షరాలా నిజమైందని 60 సం॥రాల 'స్వేచ్ఛా' భారతంలో దళితుల అనుభవాలు చెబుతున్నాయి.

మన రాష్ట్రంలో 1995 నుండి 2006 వరకు మొత్తం 20,487 కేసులు ఎస్.సి, ఎస్.టి లపై అత్యాచారాల (నిరోధక) చట్టం క్రింద రిజిస్టర్ చేయబడినాయి. రాష్ట్రంలోని మొత్తం 23 జిల్లాలోని 12 జిల్లాలు, ప్రకాశం, గుంటూరు, ప.గోదావరి, నెల్లూరు, విజయనగరం, కర్నూలు మహబూబ్‌నగర్, కడప, నిజామాబాద్, కరీంనగర్ ఖమ్మం మరియు ఆదిలాబాద్ జిల్లాలు దళితులపై అధికంగా దాడులు జరిగే జిల్లాలుగా గుర్తించి ప్రభుత్వ గజెట్‌లో ప్రకటించారు. ఆంధ్ర రాష్ట్రంలో దళితుల, పౌర, రాజకీయ, సామాజిక, ఆర్థిక సాంస్కృతిక మానవహక్కులు రోజూ ఉల్లంఘనకు గురౌతూనే వున్నాయి. కులఅణచివేతలు, వేర్పాటు, విద్యావకాశాల నిరాకరణ, భూమి నీరు గౌరవంగా బతికే హక్కును నిరాకరించడం ద్వారా, అంటరానితనాన్ని అడుగడుగునా పాటించడం, యింకా ఎన్నో లెక్కలేనన్ని కించపరిచే ఇతర పద్ధతుల్లో దళిత మానవహక్కులు ఉల్లంఘించబడుతున్నాయి.

ప్రపంచీకరణ పేరుతో సాంప్రదాయ వృత్తులు ధ్వంసమయ్యి దళితులు జీవనాధారం కోల్పోయి, రోజు రోజుకు నిరాధరణకు గురవుతున్నారు. సాంప్రదాయ వృత్తులకు ప్రత్యామ్నాయంగా దళితులకు ప్రపంచీకరణలో సముచిత స్థానం లేదు. విద్యా, వైద్యం అన్నీ మార్కెట్లో సరుకులే. రిజర్వేషన్ల పేరుతో కొన్ని దశాబ్దాలుగా లబ్ధిపొందుతున్నారని అనేక రకాలుగా ప్రచారాలు ఉన్నా, కనీస కూటి కోసం కోటి తిప్పలు పడటం దళితులకు నిత్యకృత్యమైపోయింది. ఎన్నో పథకాలు, భూ పంపిణీలు పేపర్లకే పరిమితమౌతున్నాయి. వ్యవసాయరంగం కూడా క్షీణించడంతో గ్రామాల్లోని దళితుల జీవితం మరీ దుర్భరంగా మారింది. ఉచిత విద్య పేరుతో ప్రభుత్వ పాటశాలల్లో చదివిన చదువులు యువకులను ఆటోడ్రైవర్లుగా, స్త్రీలను, కుట్లు, అల్లికలకు పరిమితం చేస్తూ, అసలు హైటెక్ చదువులు దళిత యువతకు కలగానే మిగిలిపోతుంది. గ్రామాలను వదిలి వలసలు వెళుతున్న దళిత కుటుంబాల్లోని స్త్రీలు, బాలికల పరిస్థితి చూస్తే,పనిలేక వ్యభిచార కూపాల్లో ఇరుక్కుంటున్న వారు కోకొల్లలు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా దళితులు ప్రధానంగా దళిత స్త్రీలు అనేకరకాల దోపిడీని ఛేదించి ప్రధాన స్రవంతిలోకి రావాలంటే అది కొంతమంది దళిత నాయకుల వల్ల మాత్రమే సాధ్యమయ్యే పని కాదు. రాష్ట్రంలో దళిత సంఘాలు, దళిత మహిళా సంఘాలు, మానవ హక్కుల సంఘాలు ఏకమై ఒక నూతన ఒరవడిని, ప్రత్యామ్నాయ సంస్కృతిని, సమానత భావజాలాన్ని సృష్టించుకోవాలి.

తన బాల్యం మొదలు జీవిత పర్యంతం ఎన్నో అవమానాలను ఎదుర్కొన్న బాబాసాహెబ్ అంబేద్కర్ తన ప్రజలను ఈ వివక్షతా కోరల నుండి రక్షించడానికి తన జీవితాన్నే అంకితం చేశారు. తన వ్యక్తిగత కుటుంబ జీవిత క్షేమాన్ని తృణప్రాయంగా భావించి అంచెలంచెలుగా ఉన్నత విద్యలను సాధించి, సమాజ చరిత్రలు, వేద పురాణాలు వాటి వెనుక ఉన్న కుటిల సంస్కారాలను బట్టబయలుచేసి సమాజాన్ని కులరహిత సమాజంగా, వివక్షతారహిత సమాజంగా మలచుకోవడానికి కావలసిన ఆలోచనా విధానాలను అందించారు. అపారమైన జ్ఞానంతో ప్రపంచ మేధావిగా గుర్తింపబడడమే కాకుండా, భారత రాజ్యాంగ రచనాకమిటికీ నాయకత్వం వహించి శతాబ్దాలుగా అణచివేయబడిన దళిత, గిరిజనవర్గాల రక్షణకు, ఉన్నతికి అనేక హక్కులు పొందుపరిచారు.

1. భారత రాజ్యాంగంలోని అధికరణం 17 అంటరానితనం మరియు దానిని పాటించడం నిషేధించడం జరిగింది. అంటరానితనాన్ని ఏ రూపంలో పాటించినా, పాటించడాన్ని ప్రోత్సహించినా తద్వారా ఏవిధమైన నష్టం కలిగించినా చట్టప్రకారం శిక్షించాలి. దీనిని అమలుపరచడానికి 1955లో 'అంటరానితనం (నేరాల) చట్టం 1955ని' పార్లమెంటు అమలులోకి తెచ్చింది. ఈ చట్టం సరైన ఫలితాలనివ్వకపోవడంతో ఇదే చట్టాన్ని కొన్ని మార్పులతో 1976లో 'పౌరహక్కుల పరిరక్షణ చట్టం 1955'గా తీసుకొని రావడం జరిగింది.

దళితులకు, గిరిజనులకూ సమానత్వ హక్కు, సామాజిక సమైక్యతలను కల్పించి, సత్ఫలితాలను పొందేలా చేయడం, సమాజంలో శాసనపరమైన , నైతికపరమైన, విలువలను కోల్పోయిన ఆచారాలను, సాంప్రదాయాలను గుడ్డిగా అనుసరించే మూఢనమ్మకాల ఊబిలో నుండి బయటపడేలా చేయడం, సాధారణ పౌరులతో సమానంగా దళితులకు కూడాఅసమానత, దురాచారాలు, ఆంక్షలు, కులం లేక మతం పేరుతో నిషేధం మొదలైనవి తొలగించి వారు జనజీవన స్రవంతిలో భాగంగా మారడానికి అన్ని అవకాశాలను కలుగచేయడం ఈ చట్టం యొక్క ప్రధాన లక్ష్యాలుగా అమలుపరచాలని సుప్రీంకోర్టు సూచించింది. అయితే వాస్తవంగా జరుగుతున్నదేమిటి? మన ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పైన తెలిపిన లక్ష్యాల కోసం పనిచేసి దళితుల హక్కులను కాపాడుతున్నాయా?

మనదేశంలో 1992 నుండి 2006 మధ్య దళితులపై జరిగిన దాడులసంఖ్య 3,98,644 ఇక మన ఆంధ్ర రాష్ట్రంలో 2000లో సంవత్సరంలో 1613 కేసులు 2001లో 2020 కేసులు 2002లో 2057 కేసులు, 2003లో 2624 కేసులు, 2004లో 2204, 2005లో 2483 మరియు 2006లో 3480 కేసులు మొత్తం 16481 కేసులు నమోదయ్యాయి. అనగా 6 సం॥రాలలో 9.5% నుండి 20.5 % శాతం వరకు పెరిగింది. పెరుగుతున్న ఈ నేరాలను అదుపుచేయడానికి నిరోధించడానికి షెడ్యూల్డు కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల అత్యాచారాల నిరోధక చట్టం 1989 మరియు షెడ్యూల్డు కులాల మరియు షెడ్యూల్డు తెగల అత్యాచారాల నిరోధక నిబంధనలు 1995 అమలులోనికి వచ్చాయి. అయినా పెరుగుతున్న దాడులు, నేరాల క్రమాన్ని అరకట్టలేకపోతున్నాయి. దళితుల హక్కులను పరిరక్షించలేకపోతున్నాయి.

"హక్కులు చట్టబద్దంగా కాకుండా సమాజంలో రాజకీయ, నైతిక ప్రలోభాల ద్వారా పరిరక్షించబడతాయి. హక్కులను గుర్తించేందుకు సమాజం సిద్దంగా వుంటే అవి బద్రంగా వుంటాయి. దానినే చట్టం గుర్తించి శాసనరూపం కల్పిస్తుంది. వ్యక్తిగత హక్కులను సమాజం తిరస్కరిస్తే, ఏ చట్టం ఏ పార్లమెంటు ఏ న్యాయవ్యవస్థ దానిని కాపాడి ఆచరణలోనికి తీసుకురాలేవు." అన్న ప్రియతమ నాయకుడు అంబేద్కర్ గారి సందేశం నుండి మనం గ్రహించవలసిన కర్తవ్యం భారతరాజ్యాంగము ద్వారా సంక్రమించిన పౌర రాజకీయ, సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక, మహిళా, వికలాంగుల హక్కులు, జోగినీ, సఫాయి కర్మచారీల హక్కులు మరియు బాలలహక్కుల గురించి మనం తెలుసుకోవాలి. ఈ హక్కులపై మన వారిని చైతన్యవంతం చేయాలి. ఈ హక్కుల విలువలు గురించి వాటిని గౌరవించవలసిన నైతిక బాధ్యతల గురించి సభ్య సమాజాన్ని చైతన్యవంతం చేయాలి. హక్కుల సక్రమ అమలులో అధికారుల బాధ్యతను గుర్తించి వారికి సహకరించాలి, వారి సహకారాన్ని పొందాలి. ఆనాడు డా॥ అంబేద్కర్, దళితుల విముక్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసి అమూల్యమైన జ్ఞానాన్ని స్వాతంత్ర ఫలాల్ని మనకు అందేలా చేశారు. నేడు యువత అంబేద్కర్ స్ఫూర్తిలో వారిఆలోచనా విధానాన్ని దళితుల హక్కులను పల్లెపల్లెనా ప్రచారం చేయాలి.

ఈ ఆలోచనలో భాగంగానే అనేక దళిత సంఘాలు సంస్థలు కలిసి ఏప్రిల్ 14న 2008 హైదరాబాద్‌లోని ట్యాంక్ బండుపై అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొని రాష్ట్రంలోని అన్ని జిల్లాలోనూ, దళిత హక్కుల పై రాష్ట్రవ్యాప్త ప్రచార రథయాత్రను ప్రారంభిస్తున్నాయి. ఈ రథయాత్ర 3 రూట్లలో, 3 రథాలుగా బయలుదేరి రథయాత్ర రూట్ మాప్‌లో తెలియచేసిన విధంగా 14-4-2008 నుండి 21-4-2008 వరకు కొనసాగుతుంది. ఆయా జిల్లాలోని దళిత సంఘాలు, స్వచ్ఛంధ సంస్థలు, ఇతర ప్రజాసంఘాలు, మీకు దగ్గరగా వున్న రూట్‌మాప్‌లో తెలియచేసిన స్థలంలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. అదేవిధంగా మీకు తెలిసిన అనేక మందికి ఈ యాత్ర గురించి తెలియచేసి వారు కూడా పాల్గొనేలాగా ప్రేరేపించి, ఈ రథయాత్రను విజయవంతం చేయవలసినదిగా కోరుతున్నాము. ●

---

(➻ 6వ పేజీ తరువాయి ..... )

ఇలా చెప్పుకుంటూ పోతే ఈ దేశంలో మహిళలకు ఎంత భద్రత ఉండో స్పష్టంగా అర్థమవుతోంది. సాధారణ సామాజిక పరస్థితులలోనే కాక, రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వ యంత్రాంగమైన పోలీసులే మహిళలపై అత్యాచారాలుచేస్తున్నారు. ఇలాంటి నేపథ్యంలో మహిళల విషయంలోను, వారిని అరెస్ట్ చేసే విషయంలోను మరిన్ని కట్టుదిట్టాలు చేయాల్సింది పోయి అంతో ఇంతో అమలులో వున్న కొద్దిపాటి రక్షణలను కూడా కాలరాయడం చూస్తుంటే నివ్వెరపోవాల్సి వస్తుంది. మహిళలపై జరుగుతున్న అత్యాచారాల వాస్తవాలు ప్రభుత్వానికీ, న్యాయస్థానాలకు తెలియవని అనుకోవాలా? లేక, తెలిసినా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నాయని భావించాలా? 1983కి చెందిన షీలా బర్సే కేసులో సుప్రీంకోర్టు మహిళా ఖైదీలకు సంబంధించి కొన్ని మార్గదర్శక సూత్రాలను నినదించింది అవి-

1. ఉచిత న్యాయసహాయం అందించాలి.
2. మహిళల కోసం ప్రత్యేకంగా పరిశుభ్రమైన పరిసరాలలో 4-5 లాకప్ గదులు ఉండాలి.
3. మహిళా ఖైదీల విచారణ మహిళా పోలీసు అధికార్ల ముందరే జరగాలి.
4. అత్యంత సమీపంలో వున్న న్యాయసహాయ సంఘానికి సమాచారం అందివ్వాలి.
5. సెషన్స్ జడ్జి ఆకస్మిక సందర్శనలు జరపాలి.

అదే సుప్రీంకోర్టు ప్రస్తుత కేసులో వెలువరించిన తీర్పులో ఇలాంటి సూత్రాలన్నీ కొట్టుకుపోతాయి. ఈ పరిమాణం పట్ల ఆందోళనతో, 'మహిళా సాంస్కృతిక సంఘం' పలువురు మేధావులను, అడ్వొకేట్లను, విశిష్ట పాత్రికేయులను ఒకచోట సమావేశపరచి ఈ అంశంపై చర్చను నిర్వహించింది. ఎ.బి.కె.ప్రసాద్, ప్రత్తిపాటి వెంకటేశ్వర్లు, డా॥వి.లలిత, డా॥జయలక్ష్మి ప్రమీల తదితరులు పాల్గొన్న ఆ సభలో వక్తలందరూ ఆ తీర్పుని విమర్శించారు. ప్రపంచ బ్యాంకు, ఐ.ఎం.ఎఫ్. లాంటి అంతర్జాతీయ సామ్రాజ్యవాద సంస్థలు ప్రతి దేశంలోని పాలన, ఆర్థిక, న్యాయపరమైన అంశాలలో కల్పించుకుని కార్మికు, ఉద్యోగ చట్టాలను తిరగరాసే విధంగా ప్రభుత్వాలపై వత్తిడి తెస్తున్న నేపథ్యంలో భాగంగానే ఈ తీర్పుని గూడా చూడాల్సి వుంటుందని వారు అభిప్రాయపడ్డారు. గ్లోబలైజేషన్, ప్రైవేటీకరణ విధానాలు తెచ్చిపెట్టిన దుష్ఫలితాలకు వ్యతిరేకంగా సమీకృతమవుతున్న ప్రజల ఐక్యతను, మనో భావాలను దెబ్బతీయడానికి న్యాయస్థానాలు, పాలకుల పక్షం వహించడం విచారకరమన్నారు. తీర్పును పునఃసమీక్షించాల్సిందిగా సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేశారు.

ప్రజాస్వామ్య దేశంగా పిలువబడే మన భారతదేశంలో బలహీనులను, అణగారిన ప్రజలను బలవంతుల నుంచి, అన్యాయాల నుండి రక్షించాల్సిన కనీస విధాన, నైతిక బాధ్యతలు ప్రభుత్వాని కున్నాయి. దానికి అండగా నిలవాల్సిన బాధ్యత న్యాయస్థానాలకుంది. ఇవి రెండూ తమ బాధ్యతలను విస్మరిస్తే వాటిని సరిచేయాల్సిన పనిని ప్రజలే చేపడతారు, చేపట్టాలి కూడా.

*(ఆంధ్రప్రభ 3-1-04 సౌజన్యంతో...)* ●

# దళిత హక్కులపై ప్రచార రథయాత్ర ర్యాలీ రూట్ - 1

| క్ర. సం. | జిల్లా | తేది / సమయం | | స్థలం |
|---|---|---|---|---|
| 1. | హైదరాబాద్ | సోమ | 10.00 - 2.00 | |
| | | | ప్రెస్‌మీట్ | హైదరాబాద్ |
| 2. | నల్గొండ | 14.4.08 | 2.45 pm | మల్కాపురం |
| | | | 3.30 pm | చిట్యాల |
| | | | 4.15 pm | నార్కట్‌పల్లి |
| | | | 5.00 pm | నల్గొండ |
| | | | 8.00 pm | మిర్యాలగూడ |
| | | | ప్రెస్ మరియు | |
| | | | రాత్రిభోజనం | |
| 3. | గుంటూరు | మంగళ | 11.00 pm | దోమచర్ల |
| | | 15.04.08 | 12.00 pm | దాచేపల్లి |
| | | | 01.00 pm | పిడుగురాళ్ళ |
| | | | 02.00 am | సత్తెనపల్లి |
| | | | 11.00 am | గుంటూరు |
| | | | ప్రెస్‌మీట్ | |
| | | | లంచ్ | |
| | | | 1.00 pm | గుంటూరు |
| | | | 2.00 pm | కాజ |
| | | | 3.00 pm | నంజూర్ |
| | | | 4.00 pm | మంగళగిరి |
| | | | 5.00 pm | కాజ |
| | | | 3.00 pm | నంజూర్ |
| | | | 4.00 pm | మంగళగిరి |
| | | | 5.00 pm | తాడేపల్లి |
| 4. | క్రిష్ణ | మంగళ | 6.00 pm | విజయవాడ |
| | | 15.4.08 | 10.00 pm | లెనిన్ సెంటర్ |
| | | | రాత్రి భోజనం | శిఖామణి |
| | | | రాత్రిబస | సెంటర్ |
| | | బుధ | 11.00 | గుడివాడ |
| | | 16.4.08 | 1.00 | ముదినేపల్లి |
| | | | లంచ్ | |
| | | | 3.00 | కైకలూర్ |
| | | | 5.00 | జాన్‌పేట |
| | | | | ధనగూడెం |
| 5. | పశ్చిమ | బుధ | 6.00 pm | శ్రీపర్రు |

| క్ర. సం. | జిల్లా | తేది / సమయం | | స్థలం |
|---|---|---|---|---|
| | గోదావరి | 16.4.08 | 7.00 pm | మేడిపల్లి |
| | | | రాత్రిబస | |
| | | గురు | 10.00 am | ఏలూరు |
| | | 17.4.08 | ప్రెస్‌మీట్ | |
| | | | 12.00 ఎ.ఎం | తాడేపల్లిగూడెం |
| 6. | తూర్పు | గురు | 4.30 pm | రాజోలు |
| | గోదావరి | | | వయాపాలకొల్లు |
| | | 17.4.08 | 6.00 pm | గన్నవరం |
| | | | 7.00pm | అంబాజిపేట |
| | | | 8.00 pm | అమలాపురం |
| | | | 10.00 pm | రావులపాలెం |
| | | | రాత్రి బస | |
| | | శుక్ర | 10.00 pm | రావులపాలెం |
| | | 18.4.08 | ప్రెస్‌మీట్ | |
| | | | పబ్లిక్‌మీట్ | |
| | | | లంచ్ | |
| | | | 12.30 pm | కాకినాడ |
| | | | 4.00 pm | దివిలి |
| | | | 5.00 pm | బాలబద్రపురం |
| | | | 6.00 pm | అనపర్తి |
| | | | 8.00 pm | తుని |
| | | | రాత్రిబస | |
| 7. | విశాఖపట్నం | శని | 10.30 am | యలమంచి |
| | | 19.4.08 | 11.30 am | ఖాశింకోట |
| | | | 12.00 noon | మునగపాక |
| | | | 1.00 pm | అనకాపల్లి |
| | | పబ్లిక్ మీటింగ్ | | |
| | | ప్రెస్‌మీట్ & | | |
| | | | లంచ్ | |
| | | | 1.00 pm | విశాఖపట్నం |
| | | | లంచ్ | |
| | | | 3.00 pm | ధర్మనగరం |
| | | | 8.00 pm | కంచరపాలెం |
| | | | రాత్రిబస | లక్ష్మినగర్ |
| 8. | విజయనగరం | ఆది | | |
| | | 20.4.08 | | |
| 9. | శ్రీకాకుళం | సోమ | | |
| | | 21.4.08 | | |

# దళిత హక్కులపై ప్రచార రథయాత్ర ర్యాలీ రూట్ -2

| క్ర.సం. | జిల్లా | తేదీ / సమయం | స్థలం |
|---|---|---|---|
| 1. | రంగారెడ్డి | సోమ 14-4-08 | శంషాబాద్ |
| | | 10.00-2.00 | |
| | | మధ్యాహ్నం భోజనం | |
| 2. | మహబూబ్‌నగర్ | మంగళ 14-4-08 | |
| | | 4.00 | షాద్‌నగర్ |
| | | 7.00 | నవాబ్‌పేట |
| | | రాత్రిబస, | మహబూబ్‌నగర్ |
| | | ప్రెస్‌మీట్ | |
| | | 10.00 | బూత్‌పూర్ |
| | | 12.00 | వనపర్తి |
| | | 01.00 | కొత్తకోట |
| 3 | కర్నూల్ | బుధ 15-04-08 | |
| | | 2.00 | కర్నూల్ |
| | | మధ్యాహ్న భోజనం | |
| | | 3.00 | వెల్దుర్తి |
| | | 6.00 | డోన్ |
| | | రాత్రిబస, | పాపిలి |
| | | ప్రెస్‌మీట్ | |
| 4. | అనంతపూర్ | గురు 16-04-08 | |
| | | 11.00 | గుత్తి |
| | | 12.00 | పామిడి |
| | | 1.00 మధ్యాహ్న | అనంతపూర్ |
| | | 4.00 | బూత్‌లపల్లి |
| | | 6.00 | మాడుగుబ్బ |
| | | రాత్రిబస, | కదిరి |
| | | ప్రెస్‌మీట్ | |
| 5. | చిత్తూరు | శుక్ర, 17.4.08 | |
| | | 10.00 | మూలకల చెరువు |
| | | 12.00 | మదనపల్లి |
| | | 1.00 | పుంగనూర్ |

| క్ర.సం. | జిల్లా | తేదీ / సమయం | స్థలం |
|---|---|---|---|
| | | మధ్యాహ్న భోజనం | |
| | | 4.00 | చౌడపల్లి |
| | | 7.00 | సోమల |
| | | రాత్రిబస, | పెలేరు |
| | | ప్రెస్‌మీట్ | |
| 6. | కడప | శని 18.4.08 | |
| | | 10.00 | రాయచోటి |
| | | 12.00 | కొత్తపేట |
| | | 01.00 లంచ్ | రాజంపేట |
| | | 4.00 | వట్టిమిట్ట |
| | | రాత్రిబస, | కడప |
| | | ప్రెస్‌మీట్ | |
| | | 10.00 | బడీవెల్ |
| 6. | నెల్లూరు | ఆది, 19.4.08 | |
| | | 12.00 | నందవరం |
| | | 1.00 లంచ్ | ఆత్మకూరు |
| | | 4.00 | సంఘం |
| | | 7.00 | కలిగిరి |
| | | రాత్రిబస | కావలి |
| | | ప్రెస్‌మీట్ | |
| 7. | ప్రకాశం | సోమ, 20.4.08 | |
| | | 10.00 | గూడూరు |
| | | 12.00 | కందుకూరు |
| | | 1.00లంచ్ | కనిగిరి |
| | | 4.00 | పెదారికట్ల |
| | | 6.00 | పొదిలి |
| | | 8.00 | చీమకుర్తి |
| | | రాత్రిబస | ఒంగోలు |
| | | ప్రెస్‌మీట్ | |

# దళిత హక్కులపై ప్రచార రథయాత్ర ర్యాలీ రూట్ -3

| క్ర.సం. | జిల్లా | తేదీ / సమయం | స్థలం |
|---|---|---|---|
| 1. | హైదరాబాదు | సోమ | |
| | | 10.00-2.00 లంచ్ | |
| 2. | నల్గొండ | సోమ 14.4.08 | |
| | | 5.00 | బీబినగర్ |
| | | | భువనగిరి |
| | | 6.00 | ఆలూరు |
| | | 7.00 | బచ్చన్నపేట |
| 3. | వరంగల్ | మంగళ, 15.4.08 | |
| | | రాత్రిబస | జనగాం |
| | | ప్రెస్‌మీట్ | |

| క్ర.సం. | జిల్లా | తేదీ / సమయం | స్థలం |
|---|---|---|---|
| | | 10.00 | పాలకుర్తి |
| 4. | ఖమ్మం | 12.00 | కుసుమంచి |
| | | 1.30 లంచ్ | ఖమ్మం |
| 5. | వరంగల్ | బుధ, 16.4.08 | |
| | | 4.00 | మర్రిపెడ |
| | | 5.00 | తొర్రూర్ |
| | | రాత్రిబస | వరంగల్ |
| | | ప్రెస్‌మీట్ | |
| | | 11.00 | హసన్‌పర్తి |

# దళిత మహిళల దీనస్థితి తొలగేనా?

...✍ - సారంపల్లి

ఆరు దశాబ్దాలుగా దేశంలో "దళితోద్ధరణ" జపం చేస్తూ పాలక వర్గాలు కాలం వెల్లబుచ్చుతున్నాయి. వీరి సంక్షేమానికి ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రకటించాయి. బడ్జెట్‌లోనే కాక అన్ని అర్థిక లావా-దేవిలలో 15 శాతం కేటాయింపులు, ఉద్యోగాలలో రిజర్వేషన్లు, పథకాలలో 90 శాతం రాయితీలు, ప్రభుత్వ ఆర్థిక సంస్థలలో దళితులకు ప్రత్యేక పథకాలు అమలు జరుపుతున్నారు. విధ్యా-వైధ్య సౌకర్యాలు ఇంటి ముంగింట్లోకి తెస్తామన్నారు. గృహ నిర్మాణాలు-భూముల పంపకాలు ఒకటేమిటి, లేచింది మొదలు దళితులే మా దేవుళ్ళు అంటు దేశం మీద పడ్డారు. అయిన దళితుల జీవితం "ఎక్కడ వేసిన గొంగళి అక్కడే" అన్న చందంగా వుంది. ఏప్రిల్ 14 వచ్చిందంట ఈ పాలకులకు బాబాసాహేబ్.అంబేద్కర్ గారు గుర్తుకు వస్తారు. పూలమాలలు వేసి రుణం తీర్చుకుంటున్నారు. అంబేద్కర్ విధానాలను అమలు చేస్తున్నామంటారు. భూతద్దం పెట్టి చూసిన నువ్వు గింజంత సంక్షేమం కనరాదు.

దళితుల పరిస్థితి ఇలా వుంటే దళిత మహిళల పరిస్థితి మరింత అధ్వనంగా వుంది. మే 2007 నుండి అక్టోబర్ 2007 వరకు ఒక సమాచారం ప్రకారం 25 మంది దళిత మహిళలపై అత్యాచారాలు జరిగినట్లు నివేదిక తెలుపుతున్నది. నేడు దళిత మహిళ జీవనం అత్యంత దుర్భరంగా వుంది. వుండడానికి ఇళ్ళు, తినడానికి తిండి శరీరం కప్పుకోవడానికి తగినంత గుడ్డలేక మహిళలు మహిళలు పడుతున్న వేదన గ్రామాలలోకి వెళ్ళి వారి గుడెసెలలోని జీవనాన్ని చూస్తే సుబోదకంగా వుంటుంది. పిల్లల పోషణ బాధ్యత ఎక్కువగా మహిళలే చూస్తారు. ప్రభుత్వాలు ఎన్ని పథకాలు ప్రకటించిన దళిత పల్లెలు ఇప్పటికి రోగాలు, రోష్టులతోనే వుంటున్నాయి.

2001 జనాభా గణాంకాల ప్రకారం రాష్ట్రంలో దళిత పురుషులు 62.28 లక్షలు కాగా, మహిళలు 61.12గా వున్నారు. దాదాపు సగభాగంగా వున్న వీరు రాష్ట్ర జనాభాలో నేడు 9శాతంగా వున్నారు. ఈ రాష్ట్ర దళిత జనాభాలో పట్టణ ప్రాంతాలల్లో 21.20 లక్షలుండగా గ్రామీణ ప్రాంతాలలో 102.20 లక్షల మంది వున్నారు. అనగా 82.82 శాతం ప్రజలు నేటికి గ్రామాలలోనే నివసిస్తున్నారు. గణాంకాల ప్రకారం గ్రామాలలో నివసిస్తున్న దళిత మహిళలు 41 శాతంగా వున్నారు. వీరిలో 80 శాతం మందికి అక్షరాస్యత లేదు. పురుషులలో 47.66 శాతం అక్షరాస్యత వుండగా మహిళలలో 26.11 శాతం మాత్రమే (2001 గణాంకాలు) ఈ కొద్ది మంది అక్షరాస్యత కల్గిన మహిళలలో సగానికి మించి పట్టణాలలోనే వున్నారు. విధ్యాగందం లేని మహిళలు మూఢ నమ్మకాలకు, అంధ విశ్వాసాలకు వేల సంఖ్యలో బలి అవుతున్నారు. గ్రామలలోని పాలక వర్గాలు వీరిని తమ సరదాలకు

| క్ర.సం. | జిల్లా | తేదీ / సమయం | స్థలం |
|---|---|---|---|
| 6. | కరీంనగర్ | గురు, 17.4.08 | |
| | | 12.00 | హుజూర్‌నగర్ |
| | | 1.30లంచ్ | కరీంనగర్ |
| | | 4.00 | పెద్దపల్లి |
| | | రాత్రిబస | గోదావరిఖని |
| 7. | ఆదిలాబాదు | శుక్ర, 18.4.08 | |
| | | 10.00 | మంచిర్యాల |
| | | 12.00 | లచ్చిరెడ్డిపేట |
| | | 1.30 | జిన్నారం |
| | | లంచ్, ప్రెస్ | |
| | | 4.00 | ఉట్నూరు |
| | | 5.00 | ఇంద్రవెల్లి |
| | | 6.00 | గడిఆత్మకూరు |
| | | రాత్రి,ప్రెస్ | ఆదిలాబాదు |
| | | 10.00 | గడి ఆత్మకూరు |
| | | 12.00 | నిర్మల్ |
| 8. | నిజామాబాద్ | శని, 19.04.08 | |
| | | 11.30 | ఆర్మూర్ |
| | | లంచ్, ప్రెస్ | |

| క్ర.సం. | జిల్లా | తేదీ / సమయం | స్థలం |
|---|---|---|---|
| | | 4.00 | నిజామాబాద్ |
| | | 6.00 | డిచ్చిపల్లి |
| | | | ఇండలవని |
| | | 7.00 | సదాశివనగర్ |
| | | రాత్రి, | ప్రెస్ కామారెడ్డి |
| | | 11.00 | బికునూరు |
| 9. | మెదక్ | ఆది, 19.4.08 | |
| | | 12.00 | రామాయపేట |
| | | 01.00 లంచ్ | మెదక్ |
| | | ప్రెస్ | |
| | | 4.00 | జోగిపేట |
| | | 5.00 | అండోల్ |
| | | రాత్రిబస | సంగారెడ్డి |
| | | 12.00 | పటాన్‌చెరు |
| 10. | రంగారెడ్డి | సోమ, 20.4.08 | |
| | | 1.00 | శంకర్‌పల్లి |
| | | లంచ్,ప్రెస్ | |
| | | 4.00 | వికారాబాద్ |
| | | 6.00 | నస్కల్ |
| | | రాత్రిబస | పరిగి |

పావులుగా వినియోగిస్తున్నారు. మూఢ విశ్వాసాలను, అవిద్యాను పెంచి పోషిస్తున్నారు.

ఈ మొత్తం జనాభాలో 40.01 శాతం ప్రధాన శ్రామికులు కాగా పాక్షిక శ్రామికులుగా 49.48 శాతంగా వున్నారు. అనగా 89.49శాతం మంది ఏటువంటి ఆస్తులు లేని శ్రామికులే. ఇందులో ఎక్కువ శాతం మహిళలే పని చేస్తున్నారు.11.59 శాతం (5,72,189 మంది) వ్యవసాయరంగంలో వుండగా 64.21 శాతం (31,70,383 మంది) వ్యవసాయ కార్మికులుగా పని చేస్తున్నారు.

పై గణాంకాలను విశ్లేషించినప్పుడు 6 దశాబ్దాలు గడిచినా దళితుల జీవనంలో మార్పు రాలేదన్నది రుజువు అవుతున్నది. అక్షరాస్యత అనగా పాఠశాలలో పేరు నమోదు చేయించుకున్నవారు లేక్కలోకి వస్తారు. దళితుల్లో 95 శాతం ఉన్నత విధ్యకు లోపే ఉపసంహరించుకుంటున్నారు. వీరి కోరకు కేటాయించిన ఉద్యోగాలకు అర్హులు లేరని వేలాది ఉద్యోగాలు సంవత్సరాలు తరబడి ఖాళీగా అట్టే పెడుతున్నారు. కాని ఆ ఉద్యోగాలను నింపడానికి కావల్సిన విధ్యార్హతలను ప్రభుత్వం ప్రోత్సహించడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో దళిత మహిళలు ఉద్యోగాలలో వుండగలరా?

దళితుల సంక్షేమ హస్టళ్ళను పరిశీలిస్తే అక్కడ బాలికల స్థితి అత్యంత దుర్బరంగా వుంది. మరుగదొడ్డి సౌకర్యాలు వుండవు. వున్నా వాటికి తలుపులు వుండవు. త్రాగునీరు ఫ్లోరైడ్ మయం. గజ్జి, తామర, మలేరియా, టైపాయిడ్ లాంటి జబ్బులతో భాదపడుతున్న బాలికలు కనబడుతారు. కనీసం దుస్తులు కూడా సరిగా వుండవు. ఈ మధ్య శాసనసభ స్పీకర్ దేశంతో రాజకీయ పార్టీలు దుప్పట్లు పంపిణీ చేశాయి. ఇందులో దళిత బాలికలకు చెందినవి ఎన్నో? హస్టళ్ళలో వంటలు అధ్వాన్నంగా వుంటాయి. వార్డన్ల దయా దాక్షిణ్యాలపై ఆదారపడి చదువులు సాగిస్తున్నారు. యస్.సి హస్టళ్ళకు దళితులచే నిర్వహణ కమిటీని వేయాలి. హస్టళ్ళల్లో విధ్యాభోదనకు అనుగుణంగా టీచర్ల నియామకం చేపట్టాలి.

**దళితరైతు మహిళ ఆత్మహత్య:-**

బుస్సగారి మణెమ్మ, భర్త నర్సయ్య, చన్గోముల్ గ్రామం, పూడూరు మండలం, రంగారెడ్డి జిల్లా 30-8-2004, ఉ॥10.30 లకు ఆత్మహత్య చేసుకున్నారు

నాడు ఈమెకు యాదయ్య (17), దర్శన్ (15), సాయిన్న (9), కుమారులు ఉన్నారు ఐదు ఎకరాల నాణ్యతగల మంచి రేగడి భూమి ఉండగా అందులో ఒక ఎకరం భూమిని రు. 5వేలకు ఆర్థిక ఇబ్బందులు వల్ల తాకట్టుపెట్టింది. 6, 7 సంవత్సరాల క్రితం సహకారబ్యాంకు పిఎసియస్ అంగడీ చిట్టంపెల్లి 10,000 రుణం ఇచ్చింది. వరుస కరువులు ప్రకటించినప్పటికి ఈ మండలంలో రైతులకు రుణ రాయితీ ఇవ్వలేదు.

తిరిగి పంట వేయడానికి, గుంటూరు జిల్లా తెనాలి నుండి వచ్చిన వంజర వారి నుండి రు. 5వేలు అప్పుగా తీసుకొంది. దీనికి వడ్డీ సంవత్సరానికి 2,500 ఉంది.

గ్రామంలో పది లక్షల రూపాయలు ఈవిధమైన వడ్డీకి రుణం ఇచ్చారు. ఆ సంవత్సరం 2 సార్లు పడిన వర్షాలకు ప్రత్తి పంట వేసింది. ప్రత్తి పంట వేసిన నెల తర్వాత వరుసగా నెలరోజులు వర్షాలు లేవు. పంట ఎండిపోతున్నది. గత మూడు సంవత్సరాలుగా పంటలులేవు, త్రాగునీరు లేవు, కరువు ప్రాంతంగా ప్రకటించారు. పంటకు మందు కొట్టాలంటే వెళ్ళి అరువు తెచ్చుకోవాలి. ఈమె మల్కాపురం గ్రామం వెళ్ళి నర్సింహారెడ్డి దుకాణంలో క్రిమిసంహారిక మందులను అప్పుపై తెచ్చింది. ఇంట్లో తిండికి లేవు,వికారాబాద్‌లో వెండి కడియాలు కొదువపెట్టి 800 రూపాయలు 4రూపాయల వడ్డీ తెచ్చారు. తిండి బియ్యం అయిపోయాయి. పంట ఎండిపోతున్నది, ప్రయివేటు అప్పు, బ్యాంకు అప్పు ఎలా చెల్లించాలన్న ఆందోళన వెంట ఆడింది. గ్రామంలో అప్పు దొరికే పరిస్థితి లేదు. ముగ్గురు కుమారులను పంట చేను వద్దకు తీసుకువెళ్ళి, అప్పగింత చేసి, అక్కడే ఉన్న క్రిమిసంహారక మందు త్రాగి మరణించింది. ఆగస్టు 30న ఆత్మహత్య జరిగితే 31న పోస్టుమార్టంకు ఎవరు సహసించలేరు.గ్రామంలో మూడు ట్రాకర్టులు ఉన్న ఎవరు రాలేదు. ఇంటి పక్కనే పోలీసుస్టేషన్ ఉంది. చివరకు సెప్టెంబరు 1న పోస్టుమార్టం జరిగింది.

5 ఎకరాలు భూమి కలిగివుండి స్థానికంగా వాణిజ్యబ్యాంకు ఉన్నప్పటికి రుణం పొందడానికి అర్హత ఉన్నప్పటికి కూడా ఏ సహకారం లేక ఆత్మహత్యలకు పాల్పపడింది. దళిత కుటుంబానికి చెందిన రైతు మహిళ తానే కుటుంబ పోషణ సాధించింది. అమాయకులు ఆయన కుటుంబసభ్యులు ఈమె మరణంతో తీవ్ర నష్టపోయారు.దశాబ్దా కాలం పాటు కరువు కొనసాగుతున్న ఆ గ్రామానికి ప్రభుత్వం తరుపున ఏ రాయితీలు అందలేదు. ఆమె ఇల్లు కూడా నివాసయోగ్యం కానిదే. 100 దళిత కుటుంబాలు ఉన్నాయి. వీరికి ఇళ్ళనిర్మాణానికి నోచుకోలేదు. భూమివున్నప్పటికి ఆత్మహత్య తప్పలేదు.

**అంటరానితనం:-** పురుషులను పాలేర్లుగా పెట్టుకుంటారు. వారితో వ్యవసాయ పనులతో పాటు కుటుంబ పనులు కూడా చేయిస్తారు. మహిళలు భూసాముల భూములలో కూలీ పనులు చేస్తారు. అదే సందర్భంలో దళిత మహిళలను అంటరాని వారిగా చూస్తారు. పురుషులతో పోల్చినపుడు మహిళలపై అంటరానితనం ఎక్కువగా కనబడుతుంది. వారు ఇండ్ల ముందుకు వచ్చి వెళ్ళితే, ఆ స్థలంలో పేడతో చల్లి శుద్ధి చేసుకుంటారు. రాజ్యాంగం 17వ షెడ్యూల్డ్ ప్రకారం అంటరానితనం నేరం అని చెప్పి నేటికి 6 దశాబ్దాలు పూర్తయినా నేటికి కొనసాగడం పాలకుల చలవే తప్ప మరొకటి కాదు.

**మహిళలు-వైద్యం:-** మహిళల్లో వైద్య సౌకర్యానికి నోచుకున్నవారు 10శాతానికి మించరు. అత్యంత ప్రమాదకరమైన జబ్బులు వస్తేతప్ప దవాఖానాలకు వెళ్ళరు. కార్పోరేటు దవాఖానాల్లో 15 శాతం పేదలకు వైద్యం చేయాలన్న నిబంధన వున్న ఇంత వరకు దళితులు ఆ దవాఖానాలకు వెళ్ళే పరిస్థితి లేదు. జిల్లా దవాఖానాలు మరియు పి.హెచ్.సి సెంటర్లు వున్నప్పటికి వైద్య సౌకర్యం లభిచదు. ఇక వీరికి మిగిలింది గ్రామాలలోని ఆర్.యం.పిలు మాత్రమే. శిశు మరణాలను పరిశీలిస్తే 2007 గణాంకాల ప్రకారం వెయ్యి జననాలకు 59 మంది మరణిస్తుండగా అందులో అత్యధిక శాతం దళితులే. మూఢ విశ్వాసాలను వ్యాప్తి చేసి శిశు జననాల సందర్భంగా వారి మరణాలకు కారణభూతులు అవుతున్నారు. గుండె జబ్బులు, త్రాగునీరు ద్వారా వచ్చు ఫ్లోరైడ్ జబ్బులు వీరికే ఎక్కువ. ఆయుః ప్రమాణాలు పరిశీలించినా సగటు వయస్సు కన్నా ఈ మహిళల జీవన ప్రమాణం తక్కువ.

**ప్రభుత్వ పథకాలు:-** దళిత మహిళల పేరుతో ప్రభుత్వం అనేక పథకాలను ప్రకటించింది. పాదుపులక్ష్మి, పరికరాల కొనుగోలు సబ్సిడి,

మైక్రో ఇరిగేషన్ సబ్సిడి, పశుక్రాంతి పథకం, ఆరోగ్యశ్రీ, వృద్ధాప్య పించన్లు, సంక్షేమ హాస్టళ్ళు లాంటి పథకాలు అనేకంగా వున్నాయి. వీటి అమలు ఒక్కో సందర్భంలో వీరికి ప్రాణాంతకంగా మారుతున్నాయి. పొదుపులక్ష్మి పథకంలో ప్రతి నెలా డిపాజిట్ చేయ్యాలి. పనులు దొరకని కాలంలో డిపాజిట్ చేయ్యడానికి మైక్రోఫైనాన్స్ సంస్థల నుండి అప్పుచేస్తారు. దానిని తీర్చడానికి ఎక్కువ వడ్డీలకు వారం, వారం చెల్లింపుపై ఋణాలు తెస్తారు. ఋణాలు చెల్లించలేనప్పుడు మొత్తం గ్రూపు వారు ఇంటి పైకి వస్తారని జడిసి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. పొదుపు మాట దేవడెరుగు, ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.

పశుక్రాంతి పథకం కూడా తక్కువేమి కాదు. బర్రెలు కొనడానికి ప్రభుత్వ సబ్సిడి పోగా కొంత మొత్తం పెట్టుబడి పెట్టాలి. దీనికి అప్పు చేయ్యక తప్పదు. 4, 5 మాసాలు పాడి తగ్గిన తరువాత ఆ బర్రెను మేపడానికి దిన కూలీ ఆదాయం దానికే పెట్టాలి. గతంలో తెచ్చిన ఋణభారం పెరిగి కుటుంబ కలహాలకు చివరకు ఆత్మహత్యలకు దారీ తీస్తున్నాయి. మైక్రో ఇరిగేషన్ పథకాలు వీరి పేరుతో వున్నా కాజేస్తున్నది పెద్దలే. ఏ పథకం వీరి జీవనాన్ని ఇంత వరకు మెరుగు పర్చలేదు.

**గూడులేని బతుకులు:-** ఒక గుడిసెలో 4,5 కుటుంబాలు జీవనం సాగించాలి. 1983-84 నుండి 207 సెప్టెంబర్ 30 వరకు రాష్ట్రంలో 70.94 లక్షల ఇండ్ల నిర్మాణం (ఎకనామిక్ సర్వే 2007-08) జరిగినట్లు తెలిపింది. ఇందిరమ్మ మొదటి, రెండు, మూడు దశాలుగా అందరికి ఇళ్ళు ప్రభుత్వం ఇస్తానంది. పరిశీలిస్తే నేటికి దళితుల ఇండ్ల కొరత వెన్నాడుతూనే వుంది. ఒకే గుడిసెలో ఎక్కువ కుటుంబాలు వుండడం కారణంగా యువ జంటలు తమ కోర్కెలను బలవంతంగా అణుచుకోవడం వలన ఎక్కువగా నరాల జబ్బులకు గురిఅవుతున్నారు. మానసికంగా ఆనారోగ్యం పాలవుతున్నారు. ఇది వైద్యం లేని జబ్బుల జాబితాలోకి చేరిపోతున్నది. ముఖ్యంగా మహిళలు ఎక్కువగా ఈ సమస్యలను ఎదుర్కోంటున్నారు.

ప్రపంచీకరణ-సరళీకరణ అమలు తరువాత దళిత మహిళల ఆర్థిక పరిస్థితి, జీవన విధానం పూర్తిగా దిగజారి పోతున్నది. పటణీకరణ జరుగుతున్న నేపథ్యంలో వున్న ఆధారం పోగొట్టుకుని వలసజీవనం సాగిస్తున్నారు.

**సంక్షేమ చర్యలు:-** దళిత మహిళల అభివృద్ధికి ప్రత్యేక సంక్షేమ చర్యలు చేపట్టాలి. ప్రసూతి సౌకర్యంతో పాటు శిశు సంరక్షణ, పాఠశాల విద్యతో పాటు కోరిన వారికి కాలేజి విద్య వరకు ఉచిత సౌకర్యాలు కల్పించాలి. వారికి కేటాయించిన పథకాలను వారికే ఇవ్వటానికి మండల స్థాయి దళిత మహిళలతో పర్యవేక్షణ కమిటీలు వేయాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నవీనీకరించాలి. వీరికి కేటాయించిన ఉద్యోగాలకు తగిన విధ్యా బోధన ప్రభుత్వామే చేపట్టాలి. మేజర్లైన వారికి ఇంటి వసతి కల్పించాలి. వీరిపై జరుగుతున్న అత్యాచారల నిరోధకానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి. ●

# బాధితులకు న్యాయం, నష్టపరిహారం ఆలస్యమైతే బాధ్యులెవరు

కర్నూలు జిల్లా, తాళ్ళగడ్డ మండలం, బాచేపల్లి గ్రామం మాలవాడకు చెందిన మచమర్రి సత్యంకు నలుగురు కుమారులు. కూలీపని చేసుకొని జీవనం సాగిస్తున్నారు. మాలపేటలో తూర్పుదిశలో ఉన్న బయలు స్థలం గురించి సత్యం కుమారులైన యాకోబ్, దైనీయుడులకు అదేపేటలో ఉండే గజ్జిగల్ల పెద్ద పాములేటి, చిన్న పాములేటిల మధ్య గత ఆరు నెలలుగా వివాదం జరుగుతుంది సివిల్ కోర్టులో కేసు నడుస్తుంది. గత ఆరు నెలలుగా వివాదం జరుగుతుంది. సివిల్ కోర్టులో కేసు నడుస్తుంది. ది.24-12-06న రాత్రి 8 గంటలకు పాములేటి సోదరులు వివాదాస్పదమైన స్థలంలో ఇల్లు కడుతున్నారని తెలిసిన దైనీయుడు అతని సోదరులు మరియు కొంతమంది కలసి కోర్టు ఇచ్చిన ఇంజంక్షన్ ఆర్డర్ తీసుకొని వెళ్ళి, ఇంటి పని ఆపవలసిందిగా కోరారు. వారు ఇంటిపని ఆపక పోగా ఘర్షణకు దిగారు. వారి మధ్య ఘర్షణ జరుగుతుండగా పాములేటి సోదరులకు అండగా శీలం. రామిరెడ్డి లక్ష్మీనరసింహారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, అతని కుమారుడు విజయభాస్కర్‌రెడ్డి, రాజానాయక్, చిన్న ఓబన్న, వెంకటయ్య, వెంకటేశ్వర్లు మొదలైన వారు ఎ.పి 21 1899 అనే నంబరు గల జీపులో వచ్చారు. మిగిలిన వారు రెచ్చిపోయి బాధితులపై రాళ్ళు రువ్వి దాడి చేశారు. శీలం. చంద్రశేఖర్‌రెడ్డి జీపులో కూర్చుని ఉండగా, శీలం. లక్ష్మీ నరసింహారెడ్డి దైన్యుని చంపాలనే ఉద్దేశంతో జీపుతో ఢీ కొట్టినాడు. దైన్యుడు క్రింద పడిపోయినాడు ఇంతలో పోలీసులు రావడం గమనించిన నిందితులు పారిపోయినారు. అపుడు రాత్రి సమయం 9 గం॥లు అవుతుంది. బాధితుని అన్నదమ్ములు మరియు వారితో ఉన్నవారు దైన్యుని బాచెపల్లిలోని ఆర్‌యంపి వైద్యుడు మహబూబ్ భాషా వద్దకు తీసుకు వెళ్ళగా, అతని సలహాలపై తాళ్ళగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యలోనే మరణించాడు.

బాచెపల్లి గ్రామములో 1200 మాల మాదిగ కుటుంబాలు, వ్యవసాయ కూలీ చేసుకొని జీవిస్తున్నారు. 10 రెడ్డి కుటుంబాలు, అతి తక్కువగా ముస్లిం మైనారిటీలు జీవిస్తున్నారు. ఈ గ్రామం అడవికి దగ్గరగా ఉంటుంది. ఈ గ్రామంలో ఫ్యాక్షనిజం, రాజకీయ పలుకుబడి ఎక్కువ. పార్టీల మధ్యగొడవలు కూడా కలవు. బస్సు సౌకర్యం లేదు. దళితులు ఎక్కువ శాతం కలిగిన గ్రామమైనా, వారి మధ్య ఐక్యత లేకుండా చేసి, అగ్రవర్ణాల వారు వారిపై దాడిచేశారు.

దైన్యునికి తల్లి, ముగ్గురు అన్నదమ్ములు, భార్య, ఇద్దరు కుమారులు కలరు. వీరు వ్యవసాయ కూలీలు. దైన్యుని కుటుంబానికి తక్షణ సహాయంగా రూ. 10,000 మాత్రమే ఇచ్చి యున్నారు. తండ్రి మరణానంతరం పిల్లలు చదువుమాని, గొర్రెలు కాస్తున్నారు. వారికి జీవనాధారం లేదు. చదువు మధ్యలో ఆగి పోయింది. ఒంటరియైన మృతుని భార్య ఇద్దరు కుమారులతో దిక్కుతోచని స్థితిలో ఉంది. పోలీసులు భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్లు 147,148,324,302 r/w 149 మరియు షెడ్యూల్డు కులాలు మరియు షెడ్యూల్డు తెగల (అత్యాచార నిరోధిక) చట్టం 1989లోని సెక్షన్లు 3(1)(x) మరియు Charge Sheet లో 3(2)(v) ప్రకారం కేసురిజిస్టర్ చేశారు. అంటే బాధితులకు నష్టపరిహారంగా రూ.2లక్షలు, భూమి, పునరావాసం మరియు మృతుని పిల్లలకు ఉచిత విధ్య అందించవలసి ఉండగా హత్య జరిగి సంవత్సరం దాటినా బాధితులకు ఎటువంటి న్యాయం జరగక పోగా, వారికి ఎటువంటి నష్టపరిహారం కానీ, పునరావాసం కానీ, ప్రభుత్వం కల్పించకపోవడం కడు శోచనీయం. ●

# దళితులపై జరిగిన అత్యాచార నేరాలు - ఫిబ్రవరి - మార్చి 2008

| వ. నెం. | స్థలము | నేరం | తేది / సంఘటన వివరాలు |
|---|---|---|---|
| 1. | విజయనగరం | కులదూషణ మరియు భూ ఆక్రమణ | 12-12-07 నిడిగట్టు నర్సమ్మ తండ్రి లేటు అసిరయ్య మరియు అతని నలుగురు అన్నదమ్ములఉరి మోపాడ , డెంకాడ మం. సుమారు ఉదయం 9గంటల ప్రాంతంలో కులంపేరుతో బహిరంగంగా దూషించి సామూహిక దాడి. కారణం పిత్రార్జిత ఇంటిస్థలం కొరకై అగ్రకులస్తులు అయిన కాపులు అటకాయించి ఆ స్థలాన్ని ఆక్రమించుకొనుటకు కులదూషణ చేసి, కొట్టి ఆ స్థలము నుండ తరిమివేసినారు. |
| 2. | గుంటూరు | అత్యాచారం | 4.2.08న పాటిబండ్ల (గ్రా), పెదకూరపాడు (మం.) మరియమ్మ (22) అనే దళిత మహిళను పనికి పిలిచి ఆమెపై అత్యాచారం చేసిన రాయపురెడ్డి కేసు రిజిష్టరైంది. |
| 3. | గుంటూరు | లైంగిక వేధింపులు | 3.1.08న సాంఘిక సంక్షేమ వసతిగృహంలోని విద్యార్థులను లైంగికంగా వేధించిన వార్డెన్ భర్త కేసు రిజిష్టరైంది. నిందితుని అరెస్టు చేశారు. |
| 4. | నల్గొండ | అత్యాచారం హత్య | 5.2.08న ఎల్లాపురం, నంబాపురం పి.ఎ.పల్లి (మం.) దళిత మైనర్ బాలిక కలకొండ, సునీతను అత్యాచారం మరియు హత్య చేసిన అగంతకులు. |
| 5. | విజయనగరం | అత్యాచారం మరియు వేధింపులు | 9.2.07న చెన్న భూపాల పట్నం, విశాఖపట్నం బెల్లం భవాని అనే దళిత యువతిని అత్యాచారం చేసి లైంగికంగావేధించిన గరగ శ్రీను. |
| 6. | నల్గొండ | అత్యాచారం కులదూషణ | 11.2.08న జానంపల్లి గ్రామం, రామన్నపేట, మం. జంగల అరుణ (21) ను ప్రేమ పేరుతో మోసం చేసి కులంపేరుతో దూషించిన శ్రీను. |
| 7. | రంగారెడ్డి | ఆలయప్రవేశం నిషేధం | 16.2.08 తకలపల్లి (గ్రా), యాచర (మం) శివమాలల వేసుకున్న 15 మంది ఎస్.సి మాదిగలను దేవాలయములోని రానీయకుండా అడ్డుకున్న అగ్రవర్ణాలు |
| 8. | వరంగల్ | జోగిని | గత 10 సం॥రాలుగా పల్వపూడ్, బచన్‌పేట మండలం అతిపిన్న వయసులోనే రేణుక (14)ను జోగినిగా మార్చారు. |
| 9. | కర్నూలు | అత్యాచారం | 12.2.08న శివరం (గ్రా), అవుకు పోలీస్‌స్టేషన్ పరిధిలో మరియమ్మ అనే మహిళపై అదే గ్రామానికి చెందిన చెన్నయ్య అనే వ్యక్తి అత్యాచారంచేశాడు. |
| 10. | నెల్లూరు | దళితుల అగ్నిగుండ ప్రవేశ నిషేధం | 14.2.08న గునపాటి పాళెం గ్రా, చిట్టమూరు మం. పీర్ల పండులో దళితుల అగ్నిగుండ ప్రవేశాన్ని అడ్డుకున్న అగ్రవర్ణాలు. |
| 11. | కరీంనగర్ | బంధించి కులం పేరుతో దూషణ | 12.2.08 కొండపాక (గ్రా), వీణవంక (మం), ఉపసర్పంచి ఈదునూరి రాజయ్యాని బంధించి, కులంపేరుతో దూషించారు. |
| 12. | హైదరాబాద్ | కులదూషణ | 20.2.08న షామిర్‌పేటలో పెయింటింగ్ పనిచేసుకుంటున్న మాదిగలను కులంపేరుతో దూషించిన రెడ్లు. |
| 13. | రంగారెడ్డి | ఆలయ బహిష్కరణ | 17.2.08 తక్కళ్ళపల్లి (గ్రా), యాచారం (మం.) ఎస్.సి.ల ఆలయప్రవేశాన్ని అడ్డుకున్న అగ్రవర్ణాలు |
| 14. | నల్గొండ | సామూహిక అత్యాచారం | 18.2.08 గుర్రంబోడు తండా, మఠంపల్లి (మం), దళిత యువతిపై సామూహిక అత్యాచారం |
| 15. | కర్నూలు | దళితకుటుంబ గ్రామ బహిష్కరణ | 11.2.08న కొత్తమాడుగుల (గ్రా), ఆత్మకూరు (మం) గుంపుల, చిన్నశేఖర్ అనే దళితుని అతని కుటుంబాన్ని గ్రామం నుండి బహిష్కరించారు. |
| 16. | కర్నూలు | సామూహిక అత్యాచారం | 23.2.08న చనుగొండ్ల (గ్రా), అవుకు (మం.) కోవెలకుంట్ల నియోజకవర్గం. గ్రామంలోని దళితులను కుంటలో నీళ్ళు తీసుకొనివ్వకుండా అంటరానితనం పాటిస్తున్నారు. |
| 17. | కర్నూలు | కులదూషణ | 15.2.08న మల్కాపురం గ్రా, ఎమ్మిగనూరు మం. మాజీ సర్పంచ్ లక్ష్మన్నపై దాడిచేసి, కులంపేరుతో దూషించారు. |
| 18. | నెల్లూరు | భూ ఆక్రమణ మరియు కులదూషణ | 13.2.08 ఇస్కపల్లె గ్రా, వరికుంటపాడు పోలీస్‌స్టేషన్ ముట్లూరి రమణయ్య అనే దళితుడి భూమిని ఆక్రమించి అతనిని కులంపేరుతో దూషించిన సంఘటన. |
| 19. | చిత్తూరు | భూ ఆక్రమణ దాడి మరియు కులదూషణ | నారేవారిపల్లి గ్రా, రామసముద్రం, శ్రీనివాసులు అనే దళితుడిపై దాడిచేసి, కులంపేరుతో దూషించారు. |

| | | | |
|---|---|---|---|
| 20. | రంగారెడ్డి | ఆలయ బహిష్కరణ | అక్కంపల్లి గ్రా, యాచారం మం, దళితుల ఆలయప్రవేశాన్ని అడ్డుకున్న అగ్రవర్ణాలు |
| 21. | నల్గొండ | కులదూషణ | 26.2.08న చిర్రగూడూరు (గ్రా) మోత్కూరు (మం.) శ్రీరాములు లక్ష్మయ్యను శీల, అవిలయ్య కులంపేరుతో దూషించాడు. |
| 22. | కడప | దాడి కులదూషణ | 26.2.08న పెదశెట్టిపల్లి, ప్రొద్దుటూరు మం. నరసింహ కొట్టాలకు చెందిన పెంచలయ్యపై నర్సింహారెడ్డి దాడిచేసి, కులంపేరుతో దూషించాడు. |
| 23. | కడప | దాడి అత్యాచారం | 01.3.08 చలమారెడ్డి కొట్టాల, సిద్దమటం (మం) దళజతవాడకు చెందిన రంపాటి లక్ష్మీదేవిపై ఆదినారాయణ అలియాస్ భాష దాడిచేసి, అత్యాచారం చేశాడు. |
| 24. | మహబూబ్‌నగర్ | అంబేద్కర్ విగ్రహం కూల్చివేత | 9.3.08 శ్రీరంగాపూర్ గ్రా, పెబ్బేర్ మం, అంబేద్కర్ విగ్రహం కూల్చివేత |
| 25. | ప్రకాశం | కులదూషణ | 6.3.08న సోమరాజుపల్లి, గ్రామ, సింగరాయకొండ, పానుగోటి యానాది మాగాణి భూమికి చెందిన నీరు పారే కాలువలను ప్లొకెయినర్‌తో చదును చేసి వేల్పుల సింగయ్య మరో ఎనిమిది మందిని కులం పేరుతో దూషించారు. |
| 26. | నెల్లూరు | కులదూషణ దాడి | 7.3.08న సైదాపురం గ్రామ పంచాయితీలో దినసరి కూలిగా పనిచేస్తున్న మందా పెంచలయ్యను అదే గ్రామానికి చెందిన శివ, మల్లి, సురేంద్ర అనే వ్యక్తులు కులం పేరుతో దూషించి, దాడి చేశారు. |
| 27. | రంగారెడ్డి | కులదూషణ, దాడి | 11.03.08న ఉప్పల్ శివారు గ్రామం, మేడిపల్లి కార్యదర్శి కర్రె జంగయ్య ఇళ్ళ స్థలాల పట్టాల విషయమై వివరణ కోరినందుకు కులం పేరుతో దూషించి, దాడిచేశారని ఉపేందర్ రెడ్డిపై కేసు నమోదు చేశారు. |
| 28. | తూర్పుగోదావరి | కులదూషణ, దాడి | 8.3.08న కాపవరం (గ్రా,) ద్రాక్షారామం, రామచంద్రాపురం, 4.3.08న ఏలివెల కామయ్యను అదే గ్రామానికి చెందిన రెడ్నం వీర వెంకట సత్యనారాయణ, నల్ల, పల్లం రాజులు కులం పేరుతో దూషించి గాయపరిచారు. |
| 29. | అనంతపురం | కులదూషణ దాడి | 14.3.08న బత్తలపల్లి (గ్రా), కదిరి (మం), సబావత్, చౌలిబాయిని కులం పేరుతో దూషించి, దాడి చేసిన నిందితులకు ఐదేళ్ళ శిక్ష విధించిన స్పెషల్ కోర్టు |
| 30. | కర్నూలు | అత్యాచారం కులదూషణ | 13.3.08 పేట్నికోట (గ్రా), కొలిమిగండ్ల (మం) ఓ దళిత మహిళపై అత్యాచారం చేసి, కులం పేరుతో దూషించారు. |
| 31. | కర్నూలు | దళితులపై అగ్రవర్ణాల దాడి | 15.3.08న లింగంపల్లి (గ్రా), ఆదోని డివిజన్, రుద్రవరం ఉపాధి హామీ పథకంలో అవకతవకలు జరిగాయని ఫిర్యాదు చేసిన దళితులపై అగ్రవర్ణాల దాడి |
| 32. | కర్నూలు | దళితుడిపై సర్పంచి దాడి కులదూషణ | 14.3.08న పెద్దపూజర్ల (గ్రా), ప్యాపులి హరిజన ఓబులేసు, తనపొలానికి వెళుతుంటే పిలిచి, అవమానపరచి, కులంపేరుతో దూషించి, కొట్టబోయిన సర్పంచి, ఎస్.సి, ఎస్.టి కేసు నమోదయింది. |
| 33. | నెల్లూరు | మారణాయుధాలతో దాడి | 18.3.08న తోడేరు (గ్రా), పొదలకూరు (మం) బూదూరి శ్రీనివాసులు (20), ఎస్.సి, పాతకక్షల కారణంగా యుగంధర్ (బిసి) కత్తితో నరికాడు. |
| 34. | కడప | కులదూషణ బెదిరింపు | 20.3.08 రాజంపేట రూరల్ 2006 వ సం॥రంలో పల్లి రాజశేఖర్‌పై దాడిచేసి, కులంపేరుతో దూషించిన నిందితులు రాజీకి రాకుంటే చంపుతామని బెదిరించారు. |
| 35. | విశాఖపట్నం | కులదూషణ దాడి | 20.3.08న రావికమతం, గదబపాలెంకు చెందిన రహదారికై ఏర్పాటుచేసిన బంజరుభూమిలో పనిచేస్తున్న గిరిజనులపై కులంపేరుతో దూషించి దాడిచేశారు. పోలీసులు కేసు రిజిష్టరు చేయలేదు. |
| 36. | విజయనగరం | ఆలయ బహిష్కరణ | 23.3.08 పల్లిగండ్రెడు గ్రామంలో నూతనంగా ఆలయం నిర్మించగా దళితులను ఆలయంలోకి ప్రవేశించకుండా వెలివేసిన అగ్రవర్ణాలవారు |
| 37. | హైదరాబాద్ | మైనర్ బాలికపై అత్యాచారం | 26.3.08న నేరేడ్‌మెట్ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న వ్యక్తి మైనర్ బాలికపై అత్యాచారం చేసిన దుర్ఘటన |
| 38. | ప్రకాశం | కులదూషణ మరియు దాడి | 26.3.08న పాత మగులూరు (గ్రా), సంతమాగులూరు (మం), మొగిలి వీరయ్యను, సగినాల శ్రీను మరో ముగ్గురు కలిసి కులం పేరుతో దూషించి, కర్రలతో దాడిచేశారు. ఎస్.సి, ఎస్.టి కేసు నమోదు అయ్యింది. |



పీడిత ప్రజల బానిసత్వ నిర్మూలనకై తమ సమయాన్ని, నైపుణ్యాన్ని , తమకున్న శక్తి సామర్థ్యాలన్నింటిని త్యాగం చేసినవారు అభినంద నీయులు దుర్భరమైన పరిస్థితులను, దారుణమైన ఆక్షేపణలను, అపవాదులను, అపాయాలను, అవమానాలను సైతం లెక్క చేయక పీడిత ప్రజానికాన్ని బానిసత్వపు సంకెళ్ళ నుండి విముక్తులను చేయుటకు వారు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను, మానవ హక్కులను పొందగలిగే వరకు నిరంతరం పోరాటం సాగించే వారు ప్రశంస నీయులు.

రాజకీయాలలో దగ్గరి మార్గం లేదు. ఎంతో కాలం శ్రమిస్తే గాని రాజకీయ అధికారాన్ని సాధించుకో లేము..... మనం గొప్ప ఉద్యమాన్ని నడిపించాలి, మన శక్తినంతా దారపోయాలి. అపుడే మన ఆశయం నెరవేరుతుంది.

రాజ్యాధికారాన్ని నిమ్న వర్గాలు తమ స్వహస్తాలలోకి తీసుకుంటేనే తప్ప వారి సమస్యలన్నింటికీ పరిష్కారం కాదని మేము గట్టిగా నమ్ముతున్నాము

- డా॥ బి.ఆర్. అంబేద్కర్

మీ అభిప్రాయాలను కింది చిరునామాకు పంపండి.


**సాక్షి** హ్యూమన్ రైట్స్ వాచ్, ఎ.పి.

ఇం.నెం. 10-3-129, IInd ఫ్లోర్, టీచర్స్ కాలనీ, లేన్ నెం. 4, స్ట్రీట్ నెం. 3,

ఈస్ట్ మారేడుపల్లి, సికింద్రాబాద్ - 500 026.

ఫోన్ : 040 - 65440969 ఫ్యాక్స్ : 040 - 27737086

ఇ-మెయిల్ : Sakshi_ap@satyam.net.in వెబ్‌సైట్ : www.sakshiap.org



Published by **V. Nanda Gopal,** Director, Sakshi Human Rights Watch, A.P. Secunderabad - 500 026.